ప్రజాశక్తి

మంగళవారం 13 జూన్ 2023   8 పేజీలు

ప్రకాశం   బాపట్ల

ఆదాయాల కోసం అడ్డదారులు

- ప్రభుత్వం వచ్చిన ఏడాది నుంచే మొదలు
- రేషన్ మొదలు గనులు, గ్రావెల్ అన్ని చోట్లా వసూళ్లే
- భూముల ఆక్రమణలు.. కొనుగోళ్లలో పలువురు నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వైసిపి ప్రభుత్వం వచ్చిన ఏడాది నుంచే వసూళ్ల పర్వం మొదలైంది. అందరికీ తెలిసే వసూళ్లు చేస్తున్నారు. ఆదాయాల కోసం వైసిపి ముఖ్యనేతలు ఎంచుకున్న మార్గాలు ఇవే.. కొందరు బాగా వసూళ్లు చేస్తుంటే కొందరు చేతకాక తక్కువగా వసూళ్లు చేసుకుంటు న్నారు. మొత్తానికి అందరూ వసూళ్లలో కీలకంగానే ఉన్నారు. ఇప్పుడు అవి హద్దులు దాటడంతో ఫిర్యాదులు వరకూ వెళ్లాయి. పర్చూరు నియోజకవర్గంలో భారీగా వసూళ్లపై ఇప్పుడు పార్టీలోని కీలక నేతలు దృష్టి సారించారు. ఇప్పుడు పెద్ద ప్రచారంలోకి వచ్చాయి. సాధారణంగా వసూళ్లు ఒక ఎత్తు యితే ముక్కుపిండి బెదిరించి వసూళ్లు చేయడం ఇక్కడ చర్చించాల్సిన అంశం. సహజవనరులతో లబ్ధి పొందే రంగాల నుంచి ఈ వసూళ్లు కొనసాగుతున్నాయి.

వ్యాపారం చేసుకుని పది రూపాయలు సంపాదించుకునే సమయంలో పాలకపక్షానికి ఎంతోకొంత ఇవ్వాలనే చర్చను తెరపైకి తెస్తున్నారు. ఇక్కడే అన్ని రకాలుగా అక్రమాలు, అక్రమ వసూళ్లకు, సహజన సంపదల దోపిడీకి ఆస్కారం ఏర్పడుతోంది. ఎన్నికల్లో టిక్కెట్టు తెచ్చుకోవడం ఒక సవాలుగా మారితే గెలుపు కోసం ఖర్చుపెట్టడం మరో ఎజెండాగా మారింది. ఆర్థికంగా రూ.కోట్లు పెట్టగలిగితేనే ఎన్నికల్లోకి రండి అనే సంకేతాలు పార్టీల నుంచి ఎప్పుడైతే ఇచ్చారో అప్పుడే నేతలు దారి తప్పారు. ఆదాయాల కోసం అధికారంలోకి రాగానే అన్ని రకాలుగా అడ్డుదార్లు తొక్కుతున్నారు. అధిష్టానాలను లెక్కచేయడం లేదు. కొందరు 'న్యాయంగా..' అనే పేరుతో వ్యాపారాలు చేసుకుంటుంటే కొందరు వసూళ్లకు ప్రాధాన్యత ఇస్తున్నారు. పాలకపక్ష నేతలందరూ వసూళ్లపైనే ఆధారపడ్డారు. అధికారంలో లేనందున ప్రతిపక్ష తెలుగుదేశం నేతలు మాత్రం ఎక్కడో బయట వ్యాపారాలు చేసుకుంటున్నారు. జిల్లాలో ఆదాయం కోసం అధికార పార్టీ నేతలు సహజవనరులపైనే దృష్టి సారించారు. ప్రతి నియోజకవర్గం నుంచీ నెలకు రూ.రెండు కోట్ల నుంచి రూ.మూడు కోట్లు ఏదోరూపంలో వసూళ్లు సాగుతున్నాయని సమాచారం. పర్చూరు నియోజకవర్గ గణాంకాలపై సిఎం జగన్‌కు ఫిర్యాదు చేశారు. అన్ని నియోజకవర్గాల్లో ఇదే స్థాయిలో ఉన్నాయా? లేదా? అంటే పశ్చిమాన ఈ వనరులు లేవు. అక్కడ వేరే మార్గాలపై ▶ 2లో

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, మంత్రి సురేష్

ప్రజాసమస్యల పరిష్కారానికే స్పందన

- అర్జీలను ఆషామాషీగా తీసుకోవటానికి వీల్లేదు..
- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అత్యున్నత వేదిక ఒకటి ఉండాలని ఆలోచించి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్పందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని, సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని ప్రజల్లో ఒక నమ్మకం ఏర్పడిందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రాం ఆడిటోరియంలో సోమవారం ఏర్పాటుచేసిన నియోజకవర్గ స్థాయి ప్రత్యేక స్పందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధ్యక్షత వహించారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ విశ్వసనీయత, నిబద్ధత స్పందన కార్యక్రమానికి వచ్చిందని తెలిపారు. స్పందనలో ఒక అర్జీ వచ్చిందంటే తహశీల్దార్, ఇతర శాఖలకు చెందిన అధికారులు ఆషామాషీగా తీసుకోవటానికి వీల్లేదన్నారు. ఆ అర్జీని కలెక్టర్, జేసీ, ఆర్డీవో, తహశీల్దార్ తక్షణమే పరిష్కరిస్తారన్న ఆలోచన ప్రజల్లో వచ్చిందని చెప్పారు. సీఎం ▶ 2లో

జగనన్న విద్యాకానుకను

విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జగనన్న విద్యాకానుకను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్ అన్నారు. సోమవారం బాపట్ల కలెక్టరేట్‌లోని స్పందన సమావేశం హాలులో జగనన్న విద్యాకానుక 4వ విడత పంపిణీ కార్యక్రమంలో ▶ 2లో

విద్యాకానుక కిట్లను పంపిణీ చేస్తున్న జేసీ శ్రీధర్

ఎస్ఐ కొట్టాడని

ఫిర్యాదుదారు ఆత్మహత్య

- ఎస్ఐను వీఆర్‌కు పంపిన ఉన్నతాధికారులు
- ఎనిమిది మందిపై కేసు నమోదు

ప్రజాశక్తి-త్రిపురాంతకం

ఫిర్యాదు ఇచ్చిన వ్యక్తిని ముద్దాయిల ఎదుటే ఎస్ఐ కొట్టడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఫిర్యాదుదారు పురుగుల మందు తాగి.. ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. మండల కేంద్రమైన త్రిపురాంతకంలోని ఉత్తర బజార్‌లో అన్నదమ్ములు ఎర్రంరెడ్డి కష్ణారెడ్డి, రమణారెడ్డి అఉన్నారు. వీరిద్దరూ కలిసి చల్లా గురవారెడ్డి అనే రైతుపై గురువారం సాయంత్రం ఘర్షణకు దిగారు. అదే రోజు రాత్రి ఏటీఎం సెంటర్‌లో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇది తెలుసుకున్న పోలీసులు ఇరుపక్షాల వారిని చెదరగొట్టారు. గురవారెడ్డి మరుసటి రోజు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కష్ణారెడ్డితో పాటు అతని వర్గీయులైన గురువారెడ్డి, దుగ్గెంపూడి శశిభూషణ్‌రెడ్డిలపై ఫిర్యాదు చేశారు. శశిభూషణ్‌రెడ్డి శుక్ర, శనివారాలలో వారి ఇంటి వద్ద కత్తులతో రెక్కీ నిర్వహించినట్లు ఫిర్యాదుదారులు తిరిగి పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించారు. గురువారెడ్డి, కష్ణారెడ్డి వర్గీయులను విచారణ నిమిత్తం ఆదివారం ఎస్ఐ వెంకట సైదులు పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. కాగా ముద్దాయిల ఎదుటే ఫిర్యాదుదారుడైన గురవారెడ్డిని ఎస్ఐ వెంకట సైదులు కొట్టారని.. ఫిర్యాదుదారుడు బయటకు వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇది గమనించిన గురువారెడ్డి కుటుంబ సభ్యులు హుటాహుటిన పురుగుల మందు తాగిన గురవారెడ్డిని వినుకొండలోని ఒక ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. పురుగుల మందు తాగిన గురవారెడ్డి పరిస్థితి విషమంగా ఉందని తెలియడంతో గురువారెడ్డి బంధువులు, స్నేహితులు ఆదివారం పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన చేశారు. సోమవారం ఉదయం పురుగు మందు తాగిన గురువారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతిచెందారు.

గురవారెడ్డి (ఫైల్)

ఎనిమిది మందిపై కేసు నమోదు

చట్టం తన పని తాను చేస్తోందని దర్శి డిఎస్పీ అశోక్ వర్ధన్ అన్నారు. సోమవారం త్రిపురాంతకం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మనస్తాపంతో మృతి చెందిన గురువారెడ్డి బావ కోటిరెడ్డి ▶ 2లో

మత విద్వేషాలు రెచ్చగొడితే కఠినచర్యలు

- ఫేస్‌బుక్‌లో కామెంట్ పెట్టిన వ్యక్తిపై కేసు నమోదు
- ఎస్‌పి మల్లికగర్గ్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

సోషల్ మీడియాలో ఇతర మతాల మనోభావాలు కించపరిచేలా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్పీ మల్లికగర్గ్ అన్నారు. యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తూ మతవిద్వేషాలు రేకెత్తించేలా ముస్లిం, క్రైస్తవ వర్గాలను అవమానపరిచే విధంగా ఫేస్‌బుక్‌లో కామెంట్ పెట్టిన పి.లింగయ్య అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామన్నారు. సోషల్ మీడియాలో మతాలు, కులాలు, ప్రాంతాలు, భాషల మధ్య చిచ్చు పెట్టడం, విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం, ఇతరులను కించపర్చేలా పోస్టులు, అభ్యంతరకరమైన కామెంట్లు పెట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో పోస్టులు, కామెంట్స్ విషయంలో జాగ్రత్తగా ఉండలాని, మతవిద్వేషాలు, ఘర్షణలు రేకెత్తించేలా విధంగా పోస్టులు, కామెంట్లు పెట్టరాదని ఎస్పీ సూచించారు. మనమంతా భారతీయులమని, అన్ని మతాలను ఆదరించి సోదరభావంతో మెలిగే దేశమని, మత సామరస్యం భారతీయతకు మారుపేరని, అందరూ ప్రేమ, దయ, పరమత సహనం కలిగి ఉండాలని, సర్వమత సౌభ్రాతత్వం, సమాజ శ్రేయస్సు అందరి అభిమతం కలవాలని పిలుపునిచ్చారు. మతవిద్వేశాలు రెచ్చగొట్టేలా సంబంధించి ఏదైనా సమాచారము ఉంటే ప్రజలు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ అధికారులకు గానీ, పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నెంబర్ 9121102266 లేదా డయల్ 112 నెంబర్‌కి గానీ తెలియజేయాలని ఆమె కోరారు.

ఆదాయాల కోసం అడ్డదారులు

(మొదటిపేజీ తరువాయి)

దృష్టి పెట్టారు. గ్రానైట్‌పై అనేక మంది ఆధారపడ్డారు. తెలుగుదేశం నేతల చేతుల్లో ఉన్నవి పీకేశారు. ఇప్పుడు వైసిపి ముఖ్యనేతలే వీటిని చేజిక్కించుకున్నారు. ఆర్థికవనరులను అధికారంలోకి రాగానే ప్రతిపక్షం చేతిలో ఉంటే వాటిని గుంజేయడం సహజంగా మారింది. ఇప్పుడూ అదే జరిగింది. గతంలోనూ ఇదే జరిగింది. ఎవరు అధికారంలో ఉంటే వాళ్లు సంపాదించుకోవడం ఆనవాయితీగా మారింది. గ్రానైట్ రంగంలోనే ఈ వ్యవహారం ఎక్కువగా నడుస్తోంది. అధికారంలో ఎవరుంటే వాళ్లదే హవాగా నడుస్తోంది. కొందరు నేతలు చాలాకాలంగా ఈ రంగంలో ఉన్నారు. ఇప్పుడు కొందరు కొత్తగా లీజులు తీసుకొని మొదలుపెట్టారు. క్వారీలు చేయలేని నేతలు వసూళ్లపై దృష్టి సారించారు. ఏదో రూపంలో ఆ రంగం నుంచి ఆదాయాల కోసం వ్యూహాలు ఉన్నాయి. అవకాశం ఉన్న మేరకు నెలనెలా వసూళ్లు సాగుతున్నాయి. వీటిపై పార్టీలోని నేతలే అధిష్టానం పెద్దలకు ఫిర్యాదులు చేస్తుంటారు. మీడియాకు చెబుతుంటారు. అయినా అధిష్టానం ఎవరిపైనా ఇప్పటి వరకూ వసూళ్లకు సంబంధించిన ఫిర్యాదులపై ఏ చర్య తీసుకోలేదు. ఇప్పుడూ తీసుకుంటారా? అంటే నమ్మకం కూడా లేదు. నేతలు ఏదో రూపంలో ఎన్నికల నాటికి ఆర్థికంగా బలపడాలనే సంకేతాలే అధిష్టానాల నుంచి వస్తున్నాయి. జిల్లాలో కొందరు పశ్చిమాన భూములపై కన్నేశారు. ప్రభుత్వ భూములను కాజేస్తున్నారు. అసైన్‌భూములను కొనేస్తున్నారు. ఓ శాసనసభ్యుడు తన నియోజకవర్గంలో 200 ఎకరాలకు పైగా భూములను కొన్నారు. ఇందులో కొండ భూములు, అసైన్ భూములున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. పశ్చిమాన ఓ శాసనసభ్యుడు సోదరుడిపైనా భూ దందాలపై ఆరోపణలు వస్తున్నాయి. మరో ఎమ్మెల్యే గ్రానైట్ వ్యాపారాలు, రియల్‌ఎస్టేట్ వ్యాపారాలతో నియోజకవర్గంలోనే ఉండటం లేదనే ఫిర్యాదులున్నాయి. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కూడా తన వర్గీయులకే అప్పగించారనే ఆరోపణలూ ఉన్నాయి. ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాల్లోనూ ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలపై ఫిర్యాదులు, తిరుగుబాట్లు ఉన్నాయి. ఇసుక, రేషన్‌బియ్యం, గ్రావెల్, గ్రానైట్, కోల్డ్‌స్టోరేజీలు, పాలిషింగు యూనిట్లు, ఫ్యాక్టరీలు, రైసుమిల్లులు, ఆయిల్‌మిల్లులు, కంకరమిల్లులు ఇలా అన్ని రంగాల నుంచీ నెలనెలా వసూళ్లు ఎంతనేది నిర్ణయించారు. ఇక రియల్‌ఎస్టేట్‌పైనా భారీగా వసూ ళ్లు చేస్తున్నారు. ఎవరైనా కొత్తగా వెంచర్లు వేస్తే అందులో వాటాలు తీసుకుంటున్నారు. ఎకరాకు ఇంతని భూమి విలువను బట్టి నిర్ణయించారు. అనుమతులు పేరుతో అడ్డగోలుగా వసూళు చేస్తున్నారు. వివాదాస్పద భూములపై పంచాయతీలు చేస్తున్నారు. వీటి ద్వారా భారీగా వసూళ్లు జరుగుతున్నాయి. ఆర్థిక సంస్థల వివాదాలు పెద్దఎత్తున ఉన్నాయి. వీటిల్లోనూ తలదూర్చి పంచాయతీలు చేస్తున్నారు. రవాణా రంగంపైనా వసూళ్లు ఉన్నాయి. ఇలా అన్ని రంగాల నుంచి భారీగానే వసూళ్లు నడుస్తున్నాయి. ఇవే రేపు ఎన్నికల్లో పెట్టడానికి ఉపయోగపడతాయే ఆలోచనతోనే ఈ దందాలు చేస్తున్నారు.

జగనన్న విద్యాకానుకను సద్వినియోగం చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

భాగంగా కిట్లను జాయింట్ కలెక్టర్ శ్రీధర్, ఎమ్మెల్సీ పోతుల సునీత, ఎమ్మెల్యే కోన రఘుపతి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1లక్ష 11 వేలమంది విద్యార్థులకు జగనన్న విద్యాకానుక పథకం కింద కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్ విద్యార్థులకు రూ 27.75 కోట్ల ఖర్చుతో మూడు జతల యూనిఫాం, ఒక బ్యాగ్, ఒక బెల్ట్, ఒక జత బూట్లు, రెండు జతల సాక్స్, నోట్ బుక్స్, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ, టెక్స్టు బుక్స్, వర్క్ బుక్స్ పంపిణీ చేశారు. ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చే కిట్ ఒక్కటి రూ.2500 వెచ్చించి ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పిబిజె.రామారావు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

గోడౌన్ ఆక్రమిత స్థలం పరిశీలన

ప్రజాశక్తి- భట్టిప్రోలు

ప్రాథ వ్యవసాయ సహకార పరపతి సంఘానికి చెందిన గోడౌన్ ఆక్రమణకు గురైంది. ఈ విషయం గురించి ప్రజాశక్తి దినపత్రిలోఆదివారం ఓ కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి జిల్లా అధికార యంత్రాంగం స్పందించింది. తహశీల్దారు తొలగించిన గోడౌన్ స్థలాన్ని సోమవారం పరిశీలించారు. స్థలానికి సంబంధించిన వివరాలు, ఇక్కడ గోడౌన్ ఉంది, ఎన్ని సెంట్ల స్థలంలో ఉంది, ఎందుకు తొలగించారు.అనే వివరాలు సేకరించారు. నివేదికలు సిద్ధం చేసి తనకు అప్పగించాలని క్రింది స్థాయి అధికారులను ఆదేశించారు. జిల్లా సహకార అధికారి కెవి.రామారావు ఆదేశాల మేరకు అసిస్టెంట్ రిజిస్టర్ ఏ.అశ్విని తొలగించిన గోడౌన్ స్థలాన్ని పరిశీలించారు. గోడౌన్ ఎప్పుడు నిర్మించారు. స్థలాన్ని ఎవరు దానం చేశారు, గ్రామ పంచాయతీలో ఎప్పటి వరకు పన్నులు చెల్లించారు అనే విషయాలను పంచాయతీ కార్యదర్శి నుంచి రాత పూర్వకంగా సేకరించారు. అస్మిస్టెంట్ నంబర్ 2662 ప్రకారం 2012-13 వరకు అద్దేపల్లిలో పిఏసిఎస్ గోడౌన్‌కు పన్నులు చెల్లించినట్లు వివరాలు లభ్యమయ్యాయి. ఈ స్థలాన్ని తమ పూర్వీకులు దానంగా ఇచ్చారని, స్థలాన్ని తాము స్వాధీనం చేసుకొని అందులో మదర్‌సా నిర్మిస్తామని ఆక్రమణ దారులు తెలిపారు. అయితే ఆక్రమణ దారులు శిక్షార్హులు అని పెట్టిన ఫ్లెక్సీని కూడా మంత్రి ఆదేశానుసారం సొసైటీ అధికారులే తొలగించారని చెప్పటం పలు అనుమానాలకు తావిస్తోంది.

ఆక్రమిత స్థలాన్ని పరిశీలిస్తున్న తహశీల్దారు

ఇచ్చిన స్థలాన్ని వెనక్కు తీసుకునే హక్కు లేదు
రామారావు, డిసిఒ

దాతలు ప్రభుత్వ భవనాలు, కట్టడాలకు స్థలాన్ని ఇచ్చిన తరువాత దాన్ని మళ్లీ తీసుకునే హక్కు ఎవరికీ లేదని బాపట్ల జిల్లా డిసిఒ కెవి. రామారావు తెలిపారు. అద్దేపల్లి సొసైటీ కి చెందిన గోడౌన్ స్థలం యథావిధిగా నే ఉంటుందన్నారు. స్థలం చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేసి పరిరక్షిస్తామన్నారు. అసిస్టెంట్ జిల్లా రిజిస్టర్ ను కేటాయించి నివేదికలు సిద్ధం చేస్తున్నామను

కంటి ఆపరేషన్‌కు తరలింపు

ప్రజాశక్తి-మద్దిపాడు

వైఎస్ఆర్ ఆర్యోశ్రీ పథకంలో భాగంగా డాక్టర్ వైఎస్ఆర్ కంటి వెలుగు పథకం ద్వారా ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు మద్దిపాడు పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ మానస చెప్పారు. మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గుంటూరు శంకర్ నేత్రాలయం ఆసుపత్రి ఆధ్వర్యంలో సోమవారం కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మానస మాట్లాడుతూ వైద్య పరీక్షల అనంతరం ఆపరేషన్ అవసరమైన 47 మందిని ప్రత్యేక బస్సులో శంకర్ కంటికి ఆస్పత్రికి పంపించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 500 మందికి కంటి ఆపరేషన్లు చేయించినట్లు ఆమె తెలిపారు. ఈ నెల 15న మరో 50 మందిని కంటి ఆపరేషన్లకు పంపనున్నట్లు తెలిపారు. అనంతరం కంటి ఆపరేషన్ల కోసం ఏర్పాటు చేసి బస్సును జెండా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విన్నల చౌదరి, డాక్టర్ హనీఫ్ , సిహెచ్‌ఒ లలితమ్మ, పిహెచ్ఎన్ రంజిత కుమారి, ఎంపిహెచ్ఎస్ నాగేశ్వరరావు, బాల కోటయ్య, పారామెడికల్ అప్తాల్మిలక్ ఆఫిసర్ జయరాజు, విలేజ్ హెల్త్ క్లినిక్ కమ్యూనిటీ హల్త్ ఆఫీసర్లు, ఎంపిహెచ్ఎస్ నాగేశ్వరావు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

బస్సును ప్రారంభిస్తున్న డాకర్ట మానస

ప్రజాసమస్యల పరిష్కారానికే 'స్పందన'

(మొదటిపేజీ తరువాయి)

కూడా ప్రతి మంగళవారం కలెక్టర్లతో స్పందన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, దీని ప్రాముఖ్యత అంతగొప్పదని అన్నారు. స్పందన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లే తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఏకంగా జగనన్నకు చెబుదాం పేరుతో ముఖ్యమంత్రే ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. ఇదే స్ఫూర్తితో జిల్లా అధికార యంత్రాంగం కూడా పని చేయాలని సూచించారు. ప్రజలు వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కేంద్రానికి వెళ్లి అర్జీ ఇచ్చేవారని, ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రతి నియోజకవర్గంలోకి జిల్లా యంత్రాంగాన్ని తీసుకొచ్చి సమస్యలు పరిష్కరించాలని ఆలోచించిన కలెక్టర్‌ను ఆయన అభినందించారు. వెనుకబడిన ప్రాంతమైన యర్రగొండపాలెం నియోజకవర్గంలో రెవెన్యూకు సంబంధించిన సమస్యలు ఉన్నాయని, భూములు కబ్జాలు చేయడం, అక్రమంగా ఆన్‌లైన్ చేయించుకోవడం వంటి వాటిపై ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని కోరారు. కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో జరిగే స్పందన కార్యక్రమానికి వచ్చి అర్జీలు ఇచ్చే పరిస్థితిలో లేని వారికి అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో మంత్రి సలహా మేరకు నియోజకవర్గ కేంద్రాల్లో ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. స్పందనలో వచ్చిన 327 అర్జీలు వచ్చినట్లు చెప్పారు. వీటి పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పిటిషన్లు రీ ఓపెన్ కాకుండా అర్జీదారులు సంతృప్తి చెందేలా వీటిని పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె శ్రీనివాసులు, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చెన్నయ్య, ఐసిడిఎస్ పిడి మాధురి, జిల్లా పంచాయితీ అధికారి నారాయణరెడ్డి, పశు సంవర్ధకశాఖ జిల్లా జేడీ డాక్టర్ బేబిరాణితో పాటు పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారు ఆత్మహత్య

(మొదటిపేజీ తరువాయి)

ఫిర్యాదు మేరకు కృష్ణారెడ్డి, రమణారెడ్డి, శశిభూషణ్‌రెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సాయి, అంజిరెడ్డి, సీమోను అనే ఎనిమిది మందిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. ఆరోపణలు ఎదుర్కొన్న త్రిపురాంతకం ఎస్ఐ వెంకట సైదులును వీఆర్‌కు పంపినట్లు తెలిపారు.

సర్టిఫికెట్లు పోయినవి

ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలంలోని మిట్టపాలెం గ్రామానికి చెందిన యద్ల ఆవులయ్య తండ్రి చిన్న వెంకటేశ్వర్లు అను నేను 2023 మే నెల 30వ తేదిన యర్రగొండపాలెంలో ఇల్లు మారే క్రమంలో సర్టిఫికెట్లు ఉన్న బ్యాగ్ పోయినది. అందులో 0297949 నెంబర్ గల పదో తరగతి ఒరిజినల్ మార్కుల లిస్టు, టి393780 సీరియల్ నెంబర్ గల ఇంటర్మీడియట్ ఒరిజినల్ మార్కుల లిస్టు ఉన్నాయి. ఎంత వెతికినా అవి దొరకలేదు. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలుపగలరు.

ఇట్లు
యద్ల ఆవులయ్య, తండ్రి చిన్న వెంకటేశ్వర్లు
బ్రహ్మంగారి వీధి , యర్రగొండపాలెం
ప్రకాశం జిల్లా

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో

E.P.No.72/2022
O.S.No. 19/2019

యెండ్లూరి సుబ్బారావు - DHR
వర్సెస్
గనిపినేని వెంకటేశ్వర్లు - JDR

నోటీసు

టు,
గనిపినేని వెంకటేశ్వర్లు, S/o **శేషయ్య**, కలికివాయి గ్రామం, శింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా.

పై తెలిపిన DHR మీ మీద సదరు EP అమౌంట్ వసూలు నిమిత్తం మీ మీద పై నెంబరు EP ని దాఖలు చేసినందున సదరు పిటిషన్ పరిహారం కోసం మీ అభ్యంతరములు ఏమైన ఉన్నయెడల మీరు స్వయంగా కాని, మీ నుంచి సంపూర్ణ సంజాయిషీ పొందిన లాయరు ద్వారా కాని సదరు పిటిషన్ ప్రత్యుత్తరముల చెప్పలందుకు గాను **తేది: 20-06-2023 దికి** పిటిషన్ వాయిదా వేయబడి ఉన్నది. కావున పై తేదీన **ఉదయం 10:30 ని॥లకు** పై కోర్టువారి యెదుట హాజరై మీ సంజాయిషీ వ్రాతమూలకంగా తెలుపు కొనవలసిందిగా మిమ్మల్ని ఆదేశించడమైనది. పై తేదియందు మీరు హాజరుకాని యెడల మీ పరోక్షమందు పై పిటిషన్ తీర్మానించబడును.

వాయిదా : 20-06-2023

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
శ్రీ టి.గోపాలకృష్ణమూర్తి
DHR తరపు లాయరు

గ్రామ పంచాయతీ కార్యాలయం
జమ్ములపాలెం - టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా

ఆర్.ఓ.సి.నెం:03/2023 **టెండర్ ప్రకటన** తేది : 06-06-2023

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం జమ్ములపాలెం గ్రామ పంచాయతీ నందు 2023 - 2024 సంవత్సరమునకు తేది. 01-07-2023 నుండి 30-06-2024 వరకు కాంట్రాక్ట్ పద్ధతిపై పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. జమ్ములపాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 20-06-2023 ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గంటల వరకు జమ్ములపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు టెండర్లు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 4-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకు లోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలు కు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పనివివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	టర్న్ కాక్	01-07-2023 నుండి 30-06-2024 వరకు	1	రూ 100
2.	స్వీపర్లు	01-07-2023 నుండి 30-06-2024 వరకు	2	రూ 100
3.	ఎలక్ట్రీషియన్	01-07-2023 నుండి 30-06-2024 వరకు	1	రూ 100
4.	బిల్ కలెక్టర్	01-07-2023 నుండి 30-06-2024 వరకు	1	రూ 100

షరతులు : 1. కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2023 నుండి 30-06-2024 వరకు మాత్రమే అమలులో ఉండును.
2.గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.
3.పని సంతృప్తి కరంగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామ పంచాయతీ వారికి కలదు.

సం/- **యు.అరుణకుమారి**, పంచాయతీ కార్యదర్శి
జమ్ములపాలెం గ్రామ పంచాయతీ,
టంగుటూరు మండలం, ప్రకాశంజిల్లా

శింగరాయకొండలో పట్టపగలే చోరీ

- 36 సవర్ల బంగారు ఆభరణాలు, అరకిలో వెండి సామగ్రి అపహరణ
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన డిఎస్‌పి

ప్రజాశక్తి-సింగరాయకొండ

గుర్తుతెలియని వ్యక్తులు ఓ ఇంటి తాళం పగల కొట్టి 36 సవర్ల బంగారు ఆభరణాలు, అరకిలో వెండి సామగ్రిని అహరించారు. ఈ ఘటన శింగరాయకొండ మండలం మూలగుంటపాడులోని విద్యానగర్‌లో సోమవారం చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం... ఉమ్మడిశెట్టి చంద్రశేఖర్, రమాదేవి వృత్తి రీత్యా ఉపాధ్యాయులు. ఒకరు వలేటివారిపాలెం మండలం, మరొకరు గుడ్లూరు మండలంలో విధులు నిర్వహిస్తున్నారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు ప్రారంభం కావడంతో చంద్రశేఖర్, రమాదేవి పాఠశాలలకు వెళ్లారు. ఒంటిపూట బడి కావడంలో మధ్యాహ్న సమయంలో గుడ్లూరు మండలం కర్లపాలెం నుంచి రమాదేవి ఇంటికి వస్తుంది. అదే సమయంలో ముగ్గురు యువకులు వారి ఇంటి వైపును బైకుపై హడావిడిగా వెళ్తున్నారు. రమాదేవి ఇంటికి వెళ్లే సరికి తలుపు తాళం పగల కొట్టి ఉంది. లోనికి వెళ్లి చూడగా సామగ్రి అంతా చెల్లా చెదురుగా పడి ఉంది. బీరువాలో దాచిన బంగారు ఆభరణాలు, వెండి సామగ్రి కనిపించలేదు. ఈ విషయం గురించి కుటుంబ సభ్యులకు ఆమె సమచారం అందించింది. చోరీ గురించి సమాచారం అందుకున్న శింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్, ఒంగోలు తాలూకా సిఐ రామారావు, స్థానిక ఎఎస్‌ఐ మహబూబ్ బాషా ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం బాధితుల ఇంటి ఎదురుగా ఉన్న సిసి కెమెరాలను పరిశీలించారు. ముగ్గురు యువకులు 11 గంటల సమయంలో హెల్మెట్లు పెట్టుకొని బైకుపై వచ్చి ఇంటిలోకి ప్రవేశించారు. గంట తర్వాత బయటకు వెళ్లినట్లుగా సిసి కెమెరాల్లో నమోదు అయ్యింది. సిసి కెమెరా పుటేజీని పోలీసులు విడుదల చేశారు. వెంటనే పోలీసులు టంగుటూరు లోల్‌గేట్, కందుకూరు, ఉలవపాడు పోలీసులను అప్రమత్తం చేశారు. ఘటనా స్థలాన్ని ఒంగోలు డిఎస్‌పి నారాయణస్వామిరెడ్డి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిందితులను తర్వగా పట్టుకుంటామని చెప్పారు. ఒంగోలు నుంచి వచ్చిన క్లూజ్ టీం ఘటన స్థలంలో వేలిముద్రలు సేకరించారు. బాధితులు చంద్రశేఖర్, రమాదేవి ఫిర్యాదు మేరకు పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న డిఎస్‌పి

వేలిముద్రలు సేకరిస్తున్న సిబ్బంది

అనుమానితులు

మురుగునీటి పారుదలకు చర్యలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- చీరాల

మురుగునీటి పారుదలకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి తెలిపారు. కుందేలు పేరుకుపోయిన మట్టి, చిలచెట్ల తొలగింపు , అభివృద్ధి పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుందేరు ఆధునీకరణలో భాగంగా చిల్లచెట్లు, మట్టిని తొలగిస్తున్నట్లు తెలిపారు. డ్రోన్ల సాయంతో కలుపు మొక్కలను తొలగిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులను వేగవంతం చేసి మురుగునీటి పారుదలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం ఎంపిడిఒ శర్మ, చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు,అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌ఛార్జులు, డ్రైనేజీ డిఇ సుబ్బారావు,మున్సిపల్ డిఇ ఐసయ్య,ఎలక్ట్రికల్ డిఇ సూర్య ప్రకాష్ రావు, ఆర్అండ్‌బి డిఇ నరసింహులు, పంచాయతీ సెక్రెటరీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రోన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బలరాం

నేతాజీ నగర్ ఏర్పాటుకు ఆద్యుడు కోటేశ్వరరావు

ప్రజాశక్తి-రేపల్లె

పేదలే ఆస్తి, ఉద్యమలే ఊపిరి, బడుగు జీవుల సమస్యలే తన ఆయుధాలుగా మలచుకుని నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో ఆయన అనేక పోరాటాలు నిర్వహించారు. అక్రమ కేసులు, జైలు శిక్షలకు బెదరక పేదల సమస్యలపై పోరాడిన ఘనుడు బేతపూడి కోటేశ్వరరావు. యువకుడిగా ఉన్నప్పుడే ప్రజా సేవను బాధ్యతగా భావించి, బడుగు,బలహీన వర్గాలలో ఉద్యమ స్ఫూర్తిని నింపి ఎన్నో విజయాలు సాధించిన ఆయన జీవితం ఆదర్శనీయం. రేపల్లెలో ఓ సామాన్య కుటుంబంలో జన్మించిన కోటేశ్వరరావు స్థానిక ప్రభుత్వ హైస్కూల్ 10వ తరగతి చదివాడు. ఇంటర్మీడియట్ చదువుతూ అభ్యుదయ విద్యార్థి సంఘ నాయకుడిగా పనిచేశాడు. సామాజిక, ఆర్థిక వెనుక బాటుతనం కోటేశ్వరరావును ఉద్యమాల వైపు నడిపించాయి. కమ్యూనిస్టు భావజాలంతో ఉద్యమాల వైపు ఆకర్షితుడైయ్యాడు. 1983లో పట్టణ పేదల సంఘం ఏర్పాటు చేసి తనదైన శైలిలో సామాన్యుల హక్కుల కోసం పోరాటాలు నిర్వహించారు. 1958లో నిజాంపట్నం మండల పరిధిలోని ఎక్స్ మిలటరీ కాలనీలో 750 కుటుంబాలకు ప్రభుత్వం ఒక్కొక్కరికి 5 ఎకరాల మాగాణి, 11 సెంట్ల ఇళ్లస్థలం మంజూరు చేసింది. అందులో 56 కుటుంబాలకు చెందిన వారికి అల్లూరు వెళ్లే మార్గంలో 230 ఎకరాలు మంజూరు చేశారు. 1982-83 సంవత్సరాలలో మంతెన వెంకట రామరాజు అనే భూస్వామి దళితులకు ఇచ్చిన 230 ఎకరాలను అక్రమించాడు. బాధితులు కోటేశ్వరరావును ఆశ్రయించారు. దీంతో కోటేశ్వరరావు పేదల భూముల కోసం ఉద్యమాన్ని ప్రారంభించాడు. పోలీసులు కోటేశ్వరరావుపై మారణా యుధాలు కలిగి ఉన్నాడని కుట్ర పూరితంగా అక్రమ కేసులు పెట్టి 60 రోజులు రిమాండ్‌కు పంపారు. అయిన ప్పటికీ కోటేశ్వరరావు పేదల భూములు ఆక్రమించిన వారిపై సుప్రీం కోర్టుకు వెళ్లి భాదితులకు నష్ట పరిహారం ఇప్పించాడు. తనపైన పెట్టిన అక్రమ కేసులు లేకుండా చేసుకున్నాడు. 1984 లో రేపల్లె మండలం మోళ్లగుంటలో రాజకీయ భాదితులకు ప్రభుత్వం ఇచ్చిన 20 ఎకరాల ఉప్పు మడుల భూములను నన్నపనేని గంగాధర రావు అక్రమించాడు. కోటేశ్వరరావు గ్రామస్తుల సహకారంతో గంగధరరావుపై తిరుగుబాటు ప్రకటించాడు. అధికారులు కోటేశ్వరరావు ను బైండోవర్ చేసి తరువాత కేసు నమోదు చేసి 20 రోజులు రిమాండ్‌కు పంపారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరిం చాలని చేసిన ఆందోళనల్లో తెనాలిలో మూడు రోజులు, నల్గొండలో నాలుగు రోజులు, వరంగల్‌లో రెండురోజులు జైలు శిక్ష అనుభవించాడు. కోటేశ్వరరావు పేదల పక్షాన నిలబడి ఉద్యమాలు చేస్తూ జైళ్ల పాలు అవుతున్నాడని గ్రహించిన ప్రముఖ లాయర్లు గుంటూరులో వైకే, తెనాలిలో శివ, రేపల్లెలో కేసన రామస్వామి, నారాయణ దొర, రామ్మోహన్, అంబటి రాంబాబు, సిపిఐ ఎం ఎల్ నాయకులు ముత్తిరెడ్డి శ్రీరాములు, మాజీ చైర్మన్ గరికపాటి కష్ణ మూర్తి తమ వంతు సహకారం అందించి కేసుల నుంచి కోటేశ్వరరావుకు విముక్తి కల్పించారు.

నేతాజీ నగర్ ఏర్పాటుకు సుదీర్ఘ పోరాటం

1980లో ఆర్‌టిసి బస్టాండ్ నుంచి మసీదు సెంటర్ వరకూ నిజాంపట్నం రహదారి ప్రక్కన, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ , రైల్వేస్టేషన్ నుంచి పద్మావతి థియేటర్ వరకు ఉన్న రైల్వే, మున్సిపల్ స్థలాలలో పేదలు గుడిసెలు వేసుకుని ఉండేవారు. సుమారు 600 కుటుంబాలు. కూలీ నాలి చేసుకుని జీవిస్తున్న పేదలకు నివేసనా స్థలాలు ఏర్పాటు చేయాలని ఆయన కంకణం కట్టుకుని 1983 నుంచి 1993 వరకు సుదీర్ఘ పోరాటం చేశారు. దేవాదాయశాఖకు చెందిన 15.38 ఎకరాల భూమిని కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పేదలు 1989లో ఆక్రమించి గుడిసెలు వేశారు. పోరాట ఫలితంగా 1995లో పట్టాలు ఇచ్చారు. నేతాజీ నగర్ కాలనీ అని నామకరణం చేశారు.600 మంది నిరుపేద కుటుంబాలకు నివేశనా స్థలాల పట్టాలు ఇప్పించటంలో ఆయన కీలకపాత్ర పోషించారు. స్థానికుల కోరిక మేరకు 1987లో కోటేశ్వరరావు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి కౌన్సిలర్‌గా గెలుపొందారు. 1995లో రెండవసారి గెలుపొందారు. ఇదే కౌన్సిల్లో 18వ వార్డు నుంచి గెలుపొందిన పులిగడ్డ వెంకటమహాలక్ష్మిని 1998లో వివాహం చేసుకున్నాడు. 2000లో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా తన భార్య వెంకట మహాలక్ష్మి ని గెలిపించారు. 2005 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసి గెలుపొందారు. 2014 ఎన్నికల్లో ఒక్క ఓటు తేడాతో ఓడిపోయారు. 2021లో వైసిపి తరుపున 24వ వార్డులో పోటీచేసి విజయం సాధించాడు. కోటేశ్వరరావు సేవలను గుర్తించిన రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు, ముఖ్యమంత్రి జగన్ కోటేశ్వరరావు సతీమణి వెంకటమహాలక్ష్మిని రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించి గౌరవించారు.

బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి -రేపల్లె

అగ్ని ప్రమాదం సర్వం కోల్పోయిన బాధితులకు అందరూ అండగా ఉండాలని ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. పట్టణంలోని పెద్ద పోస్ట్ ఆఫీస్ వద్ద ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మండ సత్యనారాయణ పూరిఇల్లు దగ్ధమైంది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ బాధిత కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐ ఉమేష్

సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి : సిఐ

ప్రజాశక్తి - పంగులూరు

సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అద్దంకి రూరల్ సిఐ ఉమేష్ తెలిపారు. పంగులూరులోని వేణుగోపాలస్వామి దేవాలయం వద్ద సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో సిఐ మాట్లాడారు. ఇటీవల కాలంలో దేశంలోనూ, రాష్ట్రంలోనూ సైబర్ నేరాలు విపరీతంగా పెరిగాయన్నారు. దీంతో అమాయక ప్రజలునష్టపోతున్నారన్నారు. మనకు తెలియకుండానే మన బ్యాంక్ అకౌంట్‌లోని డబ్బు ఇతర ఖాతాలకు బదిలీ అవుతుందన్నారు. సెల్‌ఫోన్‌లో వచ్చే మెసేజ్‌లకు ప్రజలు ఆకర్షితులై తమ తెలియకుండానే సైబర్ నేరస్తుల చేతిలో మోసపోతున్నట్లు తెలిపారు. కొంతమంది విద్యార్థులను ఆటల పేరుతో ముగ్గులోకి దించి, వారి నుంచి లక్షల రూపాయలు సైబర్ నేరస్తుల ఖాతాల్లోకి జమ చేసుకుంటున్నట్లు తెలిపారు. వీరి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడ్డ యువతి యువకులు తమ జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, వారిని ఆ వైపు పయనించకుండా చేసే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల జోలికి యువత వెళ్లకుండా జాగతం చేయాలన్నారు. గ్రామాల్లోకి ఎవరెవరు వస్తున్నారు? ఏమి చేస్తున్నారు, ఎవరైనా దొంగతనాలు, దోపిడీలకు పాల్పడుతున్నారా, అనే విషయాలను శోధించేందుకు గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అల్లర్లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు గ్రామాల్లో శాంతి సంతోషాలతో ఉండేందుకు పోలీసు వ్యవస్థ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రేణింగవరం ఎస్ఐ తిరుపతిరావు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులు బదిలీ

పంగులూరు : పంగులూరు మండలంలో ముగ్గురు ప్రధానోపాధ్యాయులు బదిలీ అయినట్లు ఎంఇఒ కె.నాగభూషణం సోమవారం ప్రకటన తెలిపారు. సాధారణ బదిలీలలో భాగంగా మండల పరిధిలోని చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుమ్మా శ్రీనివాసరావు, బూదవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇమ్మడిశెట్టి అనిత, కొండ మంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. వీరాంజనేయులు బదిలీ అయినట్లు ఎంఇఒ పేర్కొన్నారు.

లాజర్ కుటుంబాన్ని పరమర్శిస్తున్న ఆనందబాబు

బాధిత కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలు మండలం పెదపులివర్రు పంచాయతీ పరిధిలోని అక్కివరిపాలెం గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు గొర్రుముచు లాజర్ గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. బాధిత కుటుంబాన్ని మాజీమంత్రి నక్కా ఆనందబాబు సోమవారం పరామర్శించి సంతాపం, సానుభూతిని వ్యక్తం చేశారు. లాజర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తునుగుంట్ల సాయిబాబా, పట్టణ అధ్యక్షుడు కుక్కల వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు, సిపిఎం నాయకులు టి. కష్ణమోహన్,ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు టిడిపి నాయకుల సమావేశం

ప్రజాశక్తి-రేపల్లె

టిడిపి నియోజకవర్గ స్థాయి నాయకుల, కార్యకర్తల విస్తత స్థాయి సమావేశం మంగళవారం నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయకుడు జివి. నాగేశ్వరరావు తెలిపారు. ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ అధ్యక్షతన నిర్వహిస్తున్న సమావేశంలో భవిష్యత్తుకు గ్యారంటీపై మహానాడులో ప్రకటించిన మినీ మ్యానిఫెస్టో గురించి చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి నియోజకవర్గ కమిటీ కార్యవర్గం, మండల కమిటీల కార్యవర్గం, అనుబంధ సంఘాల కార్యవర్గం, గ్రామ, వార్డు అద్యక్ష, కార్యదర్శులు , సర్పంచులు, ఎంపిటిసిలు,కౌన్సిలర్లు, క్లస్టర్,యూనిట్ ఇన్‌ఛార్జులు, బూత్ కన్వీనర్లు, పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

సర్టిఫికెట్లు అందజేస్తున్న మారం వెంకారెడ్డి

సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి-చీమకుర్తి

మారం చిన్నపేరిరెడ్డి చిన్నమ్మ సేవాసంస్థ ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణ పొందిన విద్యార్థులకు సంస్థ నిర్వాహకులు,మద్దిపాడు ఎఎంసి మాజీ ఛైర్మన్ మారం వెంకారెడ్డి సోమవారం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వెంకారెడ్డి మాట్లాడుతూ కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ నాయకులు రామకృష్ణారెడ్డి,మాజీ సర్పంచి మారం వెంకటేశ్వరరెడ్డి, కోటారాములు, లిటిల్‌స్టార్ కాన్వెంట్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, ఆర్‌డిఎఫ్ అధ్యక్షుడు ఇస్తర్లశంకర్, ఐసిటి కంప్యూటర్స్ నిర్వాహకులు నాగరాజు, కొండలరావు, ప్రశాంత్, దశరథరామిరెడ్డి, మధు, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

పశువుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి-రేపల్లె

వేసవిలో పశువుల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎండ తీవ్రత, వడగాల్పుల వల్ల ఆవులు, గేదలు, దూడలు, ఇతర మూగ జీవాలు తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పశుపోషకులు ఆవులను, గేదలను, పెంపుడు కుక్కలను రోడ్లపైకి వదలరాదని సూచించారు. పశువుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాటికి శుభ్రమైన మంచినీరు అందుబాటులో ఉంచాలన్నారు. పశువులకు వడదెబ్బ తగలకుండా చావిడి కి గోనెసంచులు తడిపి చుట్టూ కట్టలన్నారు. అధిక వేడి కారణంగా పశువులు నీరశించి ప్రాణం పోయే పరిస్థితి ఉంటుందన్నారు.

కౌలు రైతు నాయకులకు నోటీసులు

ప్రజాశక్తి -పంగులూరు

హక్కుల కోసం పోరాడుతున్న కౌలు రైతుల ఉద్యమాన్ని నిర్బంధాలతో అణిచివేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది. అందులో భాగంగా విజయవాడ సిసిఎల్ కార్యాలయం వద్ద జరిగే కౌలు రైతులు ఉద్యమానికి వెళ్లకుండా కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాయిని వినోద్ బాబుకు పోలీసులు ముందస్తు నోటీసు అందజేశారు. భూ యజమాని సంతకంతో పని లేకుండా, కౌలు రైతుకు కౌలు గుర్తింపు కార్డు ఇవ్వాలని, పంట నష్టపరిహారం, పంటల బీమా సౌకర్యం, సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు పంపిణీ, ఈ క్రాప్ కౌలు రైతులకు ఇవ్వాలని కోరుతూ రాష్ట్రం నలుమూలల నుంచి ప్రచార జాతాలు నిర్వహించిన విషయం తెలిసిందే. జాతాలు మొత్తం విజయవాడ చేరుకొని అక్కడ నుంచి సోమవారం సిసిఎల్ కార్యాలయానికి వెళ్లి తమ డిమాండ్లు వినిపించాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర నాయకత్వం తీర్మానించింది. ఈ మేరకు నాయకులు, కౌలు రైతులు సిసిఎల్ కార్యాలయానికి వెళ్లే ప్రయత్నంలో ఉన్నారు. ఆ కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు ప్రభుత్వం కుట్రపన్ని నాయకులను కార్యక్రమానికి వెళ్ళనీయకుండా ఎక్కడికక్కడే నిర్బంధించాలని ప్రయత్నం చేసింది. అందులో భాగంగానే కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాయండి వినోద్ బాబును ఆదివారం రాత్రి పోలీసులు కలిసి సిసిఎల్ కార్యక్రమానికి వెళ్లరాదంటూ నోటీసు అందజేశారు.

రాయిని వినోద్‌బాబుకు నోటీసు అందజేస్తున్న పోలీసు

జగనన్న విద్యాకానుక అందజేత

ప్రజాశక్తి-చీమకుర్తి

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. మండల పరిధిలోని దేవరపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, స్థానిక రామ్‌నగర్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు జగనన్న విద్యా కానుక సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకాయమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో పెను మార్పులు తెచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ చల్లా అంకులు, లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ జవహర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు భాస్కరశాస్త్రి, వీరారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు తప్పెటబాబూరావు,ఏ రామబ్రహ్మం, యల్లయ్య, పొదిలి బాలకాశయ్య, ఉపాధ్యాయులు శివపార్వతి, శ్రీనివాసరావు, నసీమాభాను పాల్గొన్నారు. **కంభం రూరల్ :** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జగనన్న విద్యా కానుక పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చేగిరెడ్డి.తులసమ్మ, ఎంఇఒ బి.మాల్యాద్రి, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు, జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి, శ్రీనివాసరావు, పి.శంకరరావు, పి.వెంకటరావు, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, కె.హనుమంతరావు పాల్గొన్నారు. **పర్చూరు** :మండల పరిధిలోని నాగులపాలెం ఎంపిపిఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ డి.నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు జగనన్న విద్యా కానుక కిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి కొల్లా సుభాష్ ఎంపిటిసి ఎం.సరోజిని, సర్పంచి డి.సుధారాణి, పాఠశాల కమిటీ ఛైర్మన్ కె.స్వప్న, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్‌బాబు, యు.రాధిక, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. **భట్టిప్రోలు :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యా కానుక కిట్లను జడ్‌పిటిసి టి.ఉదయ్ భాస్కరి, ఎంపిపి డివి. లలితకుమారి చేతుల మీదుగా అందజేశారు. ఐలవరం, వెల్లటూరు, పెసర్లంక, పెదపులివర్రు, పల్లెకొన ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు జగనన్న విద్యాకానులక కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మాచర్ల కొటేశ్వరరావు, ఎంపిటిసి మురుగుడు శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోహనరావు, నాయకులు బాలాజీ,మల్లేశ్వరరావు పాల్గొన్నారు. **చెరుకుపల్లి :** మండల పరిధిలోని ఆరేపల్లి ఎంపియుపి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాసరావు, నవీన్ కుమార్, సర్పంచి మొగిలిపువ్వు కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు. **బాపట్ల రూరల్ :** మండల పరిధిలోని అప్పికట్ల ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. డిఐ నజ్మా ఖాతున్ చేతుల మీదుగా విద్యార్థులకు యూనిఫాం, బ్యాగుల,పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ షేక్ నస్రీన్, ఉపాధ్యాయురాలు షకీలా బేగం పాల్గొన్నారు. **పిట్టలవాని పాలెం :** పిట్టలవాని పాలెం ఎస్‌సి కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వైస్ ఎంపిపి చేబ్రోలు కపానందం చేతుల మీదుగా జగనన్న విద్యా కానుక కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా కపానందం మాట్లాడుతూ విద్యార్థులు జగనన్న విద్యాకానుక కిట్లను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ దాసి సుజాత, ఉపాధ్యాయులు అమరనాథ్, రమేష్ బాబు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. **చీరాల :** విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వరుసగా నాలుగో ఏడాది కూడా జగనన్న విద్యాకానుకను అందిస్తుందని డాక్టర్ తాడివలస దేవరాజు అన్నారు. పేరాల హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థులకు ప్రధానోపా ధ్యాయుడు బి.సాల్మన్ రాజు,వార్డు కౌన్సిలర్ మల్లెల లలిత రాజశేఖర్,డాక్టర్ తాడివలస దేవరాజ్ చేతుల మీదుగా జగనన్న విద్యాకానుక కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయుడు సాల్మన్, జిల్లా సైన్స్ కో ఆర్డినేటర్ పవని భాను చంద్ర మూర్తి గాంధీ ,చంద్ర ,ప్రసన్న కుమారి వెలుగొండా రెడ్డి ,కష్ణ మోహన్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **నగరం :** స్థానిక యుపి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎంపిపి చింతల శ్రీకష్ణయ్య చేతుల మీదుగా జగనన్న విద్యాకానుక కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ విద్యార్థులు జగనన్న విద్యాకానుక కిట్లను సద్వినియోం చేసుకొని చదువులో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ హరిబాబు, ఎంపిడిఒ ,నగరం సర్పంచి ఇంకొల్లు రామకష్ణ, జడ్‌పిటిసినాగమని,విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **అద్దంకి :** ప్రభుత్వం అందిస్తున్న జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థులు సద్వినియోగం ప్రధానోపాధ్యాయుడు కెవి.శ్రీనివాసరావు తెలిపారు.

జగనన్న విద్యాకానుక అందజేస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

చీరాలలో జగనన్న విద్యాకానుక అందజేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని చక్రాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందించిన జగనన్న విద్యా కానుక కిట్లను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ ఛైర్మన్ గూగుల్ మోడీ పార్వతి, గామ సర్పంచి నగేష్, మారుతి, వంకాయలపాటి తిరుమల వరలక్ష్మి, గోగులమూడి నాగరాజు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిధిలోని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాయుడు వి.శ్రీనివాసరావు, ఎంపిపి అవిశన జ్యోతి , గ్రామ సర్పంచి చావల కల్యాణి , విద్యా కమిటీ ఛైర్మన్ కుంచాల ఆంజనేయులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండల పరిధిలోని బొమ్మనంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యమంలో ప్రధానోపాధ్యాయుడు సిహెచ్. శ్రీనివాసమూర్తి, విద్యా కమిటీ ఛైర్మన్ పెట్లూరి శాంతి, సర్పంచి గోరంట్ల పద్మావతి, ఎంపిటిసి కామేపల్లి నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు. **కొల్లూరు :** మండల పరిధిలోని తోకలవాని పాలెంలో గ్రామ సర్పంచి టి.కష్ణమోహన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చాకెట్లు, గులాబీ పూలు ఇచ్చి పాఠశాలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కష్ణమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజూ పాఠశాలకు రావాలన్నారు. క్రమ శిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. **కారంచేడు :** మండల పరిధిలోని కొడవలివారి పాలెం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను సర్పంచి కొడాలి మోహన్ కష్ణ అందజేశారు. ఈ సందర్భంగా మోహన్ కష్ణ మాట్లాడుతూ విద్యార్థులు జగనన్న విద్యాకానుక కిట్లను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉమామహేశ్వరరావు ,ఎంపిటిసి వనజ ,పంచాయతీ కార్యదర్శి జయ ప్రకాష్ తదితరలుఉ పాల్గొన్నారు. **ఇంకొల్లు రూరల్ :** స్థానిక బాలికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థునులకు ఎంపిపి బండారు అనూష చేతుల మీదుగా జగనన్న విద్యాకానుక కిట్లు అందజేశారు, ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎం.రాజ్యలక్ష్మి, ఎపిఒ టి.మోహన్‌రావు, వైసిపి మండల కన్వీనర్ బండారు ప్రభాకర్, వైస్ ఎంపిపి తూమాటి చలమయ్య, పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ కె.మల్లికార్జున్, వైస్ ఛైర్మన్ కె.పద్మావతి, ప్రధానోపాధ్యాయురాలు వి.ఉదయకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అద్దంకిలో విద్యాకానుక అందజేస్తున్న దృశ్యం

భట్టిప్రోలులో విద్యాకానుక అందజేస్తున్న దృశ్యం

కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న సోమయ్య

మున్సిపల్ స్థలాన్ని కాపాడాలి..

కలెక్టర్ దినేష్‌కుమార్‌కు సిపిఎం నేత సోమయ్య వినతి

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణ నడిబొడ్డున గల ఆర్టీసి బస్టాండు సమీపంలో గల సర్వే నెంబర్ 494/బి4లో 10 సెంట్ల విస్తీర్ణం కలిగిన మున్సిపల్ స్థలాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్‌కు సిపిఎం పట్టణ కార్యర్శి డి.సోమయ్య సోమవారం వినతిపత్రం అందించారు. ఈ స్థలాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకొని, అక్రమ నిర్మాణాలు చేసిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. వెంటనే అక్రమ నిర్మాణాన్ని తొలగించి మున్సిపల్ స్థలాన్ని కాపాడాలని కోరారు. ఈ స్థలంలో అన్నా క్యాంటిన్, సచివాలయం కూడా ఉందన్నారు. మున్సిపల్ కమిషనర్ గిరికుమార్ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ విషయంపై కలెక్టర్ దినేష్‌కుమార్ స్పందించారు. అక్కడే ఉన్న సబ్ కలెక్టర్ సేతు మాధవన్‌ను ఆదేశించారు. మున్సిపల్ స్థలాన్ని కాపాడాలన్నారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో సిపిఎం నాయకులు డికెఎం రఫి, జవ్వాజి రాజు తదితరులు ఉన్నారు.

అన్నదానం చేస్తున్న వైసిపి నాయకులు

ఘనంగా ప్రణీత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కుమారుడు బాలినేని ప్రణీత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఒంగోలులో సోమవారం ఘనంగా నిర్వహించారు. వైసీపీ కార్యాలయంలో కేకు కత్తిరించి అందరికీ పంచిపెట్టారు. దాదాపు 20 డివిజన్లలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొన్ని చోట్ల అన్నదానం చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కటారి శంకర్, ఘంటా రాము, తోటపల్లి సోమశేఖర్ పాల్గొన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న కార్పొరేటర్లు కూడా కేక్ కత్తిరించి.. శుభాకాంక్షలు తెలియజేశారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రజాశక్తి-పొదిలి

ఆరు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించి వారి ఎదుగుదలకు తల్లిదండ్రులు తోడ్పాటు అందించాలని స్థానిక సిడిపిఓ సుధా మారుతి అన్నారు. సోమవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జన భారీ ర్యాలీ కార్యక్రమం జరిగింది. స్థానిక ఐసీడీఎస్ వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి విశ్వనాథపురం సెంటర్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపివో సుధ మారుతి మాట్లాడుతూ తల్లులందరూ తమ పిల్లలను అంగన్వాడీ స్కూళ్ళలో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో ఐటిసి ప్రధమ్ కోఆర్డినేటర్ సోమ వెంకటరావు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర లభించేలా చూడాలి

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని పొగాకు వేలం కేంద్రంను ఎమ్మెల్యే బుర్రామధుసూదన్‌యాదవ్ సందర్శించి వేలం తీరును పరిశీలించారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర లభించేలా బోర్డు అధికారులు చూడాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, బోర్డు అధికారులు ,ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వైసీపీ నాయకులు డాక్టర్ పెరుగు మురళీకృష్ణ పాల్గొన్నారు.

సిఎం జగనన్న సహకారంతో...

అందరూ చదవాలి..అందరూ ఎదగాలి..

విద్యాకానుక పంపిణీలో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

చదువుతోనే సమాజంలో హెూదా లభిస్తుందని, దీంతో పాటు సమాన అవకాశాలు లభి స్తాయని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి పేర్కొ న్నారు. అందరూ చదవాలి... అందరూ ఎదగాలనేది జగనన్న సంకల్పమని, అందుకే ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగింద న్నారు. సోమవారం స్థానిక జడ్‌పి బాలికల ఉన్నత పాఠశాల లో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.శ్రీదేవి అధ్యక్షతన జరిగిన జగనన్న విద్యాకానుక పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి ముఖ్యఅతిథిగా మాట్లాడారు. గతంలో పాఠశాలలు తెరిచి.. నెలలు గడిచినా పాఠ్యపుస్తకాలు అందేవి కావన్నారు. ఇప్పుడు పాఠశాల ప్రారంభం రోజునే జగనన్న విద్యా కానుకలో పాఠ్య పుస్తకాలే కాదు... నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, బూట్లు, చదువుకు అవసరమైన ఇతర వస్తువులన్నింటినీ ప్రభుత్వమే అందించడం గర్వించదగ్గ విషయమన్నారు. జగనన్న గోరుముద్ద, నాడు-నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి జరిగిందన్నారు. ఈ పాఠశాలకు కూడా నాడు-నేడు ద్వారా రూ. 3.40 కోట్లతో పనులు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలు ఇదే విధంగా తయారు చేయడం జరిగిందన్నారు. వీటన్నింటికీ తోడు ఇంగ్లీషు చదువులు కూడా అందరికీ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు.

విద్యాకానుక అందజేసిన ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

ప్రభుత్వ పాఠశాలల్లో చదువు కోసం చేయాల్సిన పనులన్నీ సిఎం జగన్ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు ముఖ్యమంత్రి జగన్ మావయ్యను ఎప్పటికీ మర్చిపోరన్నారు. సిఎం జగన్ అందిస్తున్న సహకారంతో అందరూ చదవాలని, అందరూ ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం జగనన్న విద్యా కానుక పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, 20వ వార్డు కౌన్సిలర్ షేక్ సలీం, ఎంపిపి పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి, ఎంఇఒ బి.రాందాస్‌నాయక్, మార్కాపురం సిఐ ఎం.భీమానాయక్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ఆ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) ఎం.రవిచంద్ర పర్యవేక్షించగా ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొంది.

నిందితులపై చర్యలు తప్పవు..

- డాక్టర్ బత్తులపై దాడికి ఖండన
- విలేకరుల సమావేశంలో వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి

మాట్లాడుతున్న వెంకటరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

వైసిపి నాయకుల్లో ఎవరికైనా సమస్యలు ఉంటే... పార్టీ పెద్దల వద్ద పరిష్కరించుకోవచ్చని, అలా కాకుండా దాడులకు పాల్పడటం, పార్టీ ప్రతిష్టను దిగజార్చే విధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి హెచ్చరించారు. వైసిపి వైద్య విభాగం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బత్తుల అశోక్‌రెడ్డిపై దాడి చేయడాన్ని జంకె తీవ్రంగా ఖండించారు. ఈ దాడిని వైసిపి ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు కూడా ఖండిచాల్సిన అవసరం ఉందన్నారు. సోమవారం స్థానిక జవహర్‌నగర్ కాలనీలోని నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జంకె వెంకటరెడ్డి మాట్లాడారు. అశోక్‌రెడ్డిపై దాడి చేసిన విషయాన్ని ఈ పాటికే పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. నిందితులు ఎవరనేది పోలీసుల విచారణలో తేలిందన్నారు. దాడికి పాల్పడిన వారిపై తప్పక చర్యలు ఉంటాయన్నారు. అంతర్గత సమస్యలు ఉంటే బాలినేని శ్రీనివాసరెడ్డి, సజ్జల రామక్రిష్ణారెడ్డి లాంటి పెద్దల వద్ద పరిష్కరించుకోవాలని సూచించారు. 2024లో నిర్వహించే ఎన్నికల్లో సిఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలో ఐక్యతగా పనిచేయాలన్నారు. వైసిపి పాలనలో వివక్ష లేకుండా పథకాలు అందిన విషయాన్ని గుర్తు చేశారు. 175 స్థానాల్లో వైసిపిని గెలిపించేందుకు అందరం ఈ తొమ్మిది నెలల కాలంలో కష్టపడాలన్నారు.

ఎంపిక త్వరగా పూర్తి చేయాలి

ఎన్నికలు ఎంతో దూరంలో లేవని, వైసిపి శ్రేణులు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలకు సోమవారం విజ్ఞప్తి చేశారు. పార్టీలో అన్ని రకాల అనుబంధ సంఘాలకు బాధ్యులను ఈ నెలాఖరు లగా ఎంపిక చేయాలన్నారు. పార్టీ జెండా మోసే వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లో విస్తతంగా ప్రచారం చేయాలన్నారు. విద్యా దీవెన, జగనన్న విద్యా కానుక, అమ్మఒడి పథకం ద్వారా విద్యా రంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి జగన్ ఒక్కరే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న విషపు ప్రచారాలను పార్టీ కార్యకర్తలు ఖండిస్తూ మరోవైపు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ పశ్చిమ ప్రకాశం పై అభిమానంతో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేశారన్నారు. పశ్చిమ ప్రకాశం ప్రజల ఆకాంక్షల మేరకు వచ్చే అక్టోబర్ నాటికి వెలుగొండ ప్రాజెక్టు పూర్తవుతుందని చెప్పారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంపై ముఖ్యమంత్రి జగన్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారని తెలిపారు. విలేకరుల సమావేశంలో వైసిపి నాయకులు పంబి వెంకటరెడ్డి, మందటి మహేశ్వరరెడ్డి, మందటి శివారెడ్డి పాల్గొన్నారు.

గడపగడపకూ..కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

అంబపురంలో 'గడపగడపకూ..'

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని వాగుమడుగు సచివాలయం పరిధిలోని అంబపురంలో సోమవారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి పాల్గొని అందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ లబ్ధిదారులతో మమేకమై.. జగనన్న ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. సంక్షేమ పథకాలను గుర్తించి రానున్న ఎన్నికల్లో వైసిపి గెలుపే ధ్యేయంగా లబ్ధిదారులు కృషి చేయాలని కోరారు. తొలుత పంచాయితీ సర్పంచి బూదాల జోసఫ్, కమలాకర్‌రావు శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డికి ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో కంభం మాజీ శాసన సభ్యులు ఉడుముల శ్రీనివాసరెడ్డి, సర్పంచి బుదాల కమలాకర్, ఎంపిటిసి చెన్నబోయిన క్రిష్ణవేణి, ఎంపీపీ మురళీకష్ణ, జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, మండల కన్వీనర్ మోర శంకర్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాసమూర్తి, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు బూదాల థామస్, ఎపిఎం కె.గోపాలక్రిష్ణా రెడ్డి, నాయకులు ఉడుముల రామనారాయణరెడ్డి, చిరుగూరి కోటేశ్వరరావు, పాలూరి వెంకటేశ్వర్లు, బాలయ్య, గురవయ్యపాల్గొన్నారు.

మాజీ ఎంపిపి రాంబాబు మృతి

ప్రజాశక్తి-ముండ్లమూరు

రాంబాబు (ఫైల్)

మండలంలోని తూర్పు కంభం పాడు గ్రామానికి చెందిన చాగంటి రాంబాబు(62) సోమవారం మృతిచెందారు. హైదరాబాదులోని ఒక ప్రవేటు హాస్పిటల్‌లో గుండెకు సంబంధించి శస్త్రచికిత్స చేయించు కోగా.. ఆపరేషన్ ఫెయిల్ కావడంతో చనిపోయారు. మృతదేహాన్ని స్వగ్రామం కంభంపాడు గ్రామానికి తీసుకురాగా దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, ముండ్లమూరు మండల టీడీపీ నాయకులు మాజీ ఎంపిపి మందలపు వెంకట్రావు, మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాసరావు, మాజీ జెడ్‌పిటిసిలు వరగాని పౌలు, నాగరాజు, మండల మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. రాంబాబు కంభంపాడు గ్రామంలో రెండు సార్లు సర్పంచ్‌గా పనిచేసి పసుపుగల్లు ఎంపి టిసిగా గెలుపొంది ఎంపిపిగా ఎన్నికయ్యారు. గ్రామాభివృద్ధికి కృషిచేసి గ్రామానికి ఎత్తిపోతల పథకాలను మంజూరు చేయించారు. ఎత్తిపోతల పథకాలలో తూర్పు కంభంపాడు గ్రామానికి మొదటిస్థానంలో నిలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతదేహాన్ని ఒంగోలులో ఆయన ఇంటికి తరలించి.. మంగళవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

సబ్‌కలెక్టర్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-మార్కాపురం

రెవెన్యూ డివిజన్ కేంద్రమైన మార్కాపురంలో రెవిన్యూ డివిజనల్ కార్యాలయం ఇటవల హెూదా పెరిగింది. సబ్ కలెక్టర్ కార్యాలయంగా మార్పు చేయడం జరిగింది. సబ్ కలెక్టర్‌గా ఐఎఎస్ అధికారి సేతు మాధవన్ కొనసాగుతున్నారు. బ్రిటీష్ కాలంలో నిర్మించిన పురాతన భవనంలో కొనసాగుతోంది. సబ్ కలెక్టర్ కార్యాలయంగా మార్పు చేయడంతో పాత భవనానికి మెరుగులు దిద్దారు. రూ. 25 లక్షల వ్యయంతో హంగులు సమకూర్చారు. కార్యా లయ రూపు రేఖలు మార్చేశారు. అన్ని వసతులతో రూపొందిన మార్కాపురంలోని సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో సిబ్బంది పనిచేయాలన్నారు. ఇక్కడ పరిష్కారం కావాల్సిన సమస్యలతో జనం ఒంగోలు వరకు వస్తున్నారన్నారు. ఇకపై అలా కాకుండా ఇక్కడే పరిష్కారం జరిగేలా ఇక్కడి అధికారులు, సిబ్బంది పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, సిబ్బంది పాల్గొన్నారు.

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

'పేస్'లో 32 మందికి ఉద్యోగాలు..

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 32 మంది విద్యార్థులు ఉద్యోగాలకు అర్హత సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ పేర్కొన్నారు. సోమవారం ప్రముఖ 24/7, ఎ1కంపెనీచే నిర్వహించబడిన ప్రాంగణ ఎంపికలకు జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన 130 మంది విద్యార్థులు హాజరయ్యారు. వారికి ఆన్ లైన్ టెస్ట్ మరియు ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహించి 32 మందిని ప్రాసెస్ అసోసియేట్స్ గా నియామకం చేశారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్స్ డీన్ కె రూపా అక్కేష్ మరియు డీన్ ఆఫ్ స్టూడెంట్స్ అఫైర్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు, కళాశాల అధ్యాపక సిబ్బంది ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

సిఎస్‌పురం తహశీల్దార్‌గా నాగుల్‌మీరా

ప్రజాశక్తి-సిఎస్.పురం

సిఎస్.పురం మండల తహశీల్దార్‌గా షేక్.నాగులమీరా సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన కురిచేడు తహశీల్దార్‌గా పనిచేస్తూ బదిలీపై సిఎస్.పురం తహశీల్దార్‌గా వచ్చారు. ఆయన మాట్లాడుతూ మండలంలో భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన సర్వేయర్ సంజీవయ్య

ప్రజాశక్తి-గిద్దలూరు

ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా గిద్దలూరు మండల సర్వేయర్‌గా బాధ్యతలు చేపట్టిన సర్వేయర్ సంజీవయ్య సోమవారం స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా సర్వేయర్‌తో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించేలా చూడాలన్నారు.

'అన్నా'ను కలిసిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్

మండల ఫుడ్ ఇన్స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పిడతల శివగంగిరెడ్డి స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబుని మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం మార్కాపురంలోని జవహర్ నగర్ లోని ఎమ్మెల్యే అన్నా నివాసంలో కలిసి శాలువాతో సన్మానించారు.

పొదిలి తహశీల్దార్‌గా అశోక్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి తహశీల్దార్‌గా అశోక్‌కుమార్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నాగులుప్పలపాడు తహశీల్దార్‌గా పనిచేస్తున్న ఆయన ఇటీవల పొదిలికి బదిలీ అయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న డి.భాగ్యలక్ష్మి మార్కాపురం బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించేందుకు వచ్చిన అశోక్‌కుమార్‌రెడ్డికి స్థానిక రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు ఆయనను మర్యాదపూర్వకంగా సత్కరించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఆర్ఐ కిలారి సుబ్బారావు, వీఆర్‌ఓలు వెంకట రెడ్డి, మురళి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పొగాకు సరాసరి ధర రూ.223.19

ప్రజాశక్తి-కొండపి

కొండపి వేలం కేంద్రంలో సోమవారం నాడు పొగాకు సరాసరి ధర కిలో రూ.223.19 పలికిందని వేలం నిర్వహణాధికారి ఎస్.రామారావు తెలిపారు. వేలం కేంద్రానికి అక్కచెరువుపాలెం, గోగినేనివారిపాలెం, పైడిపాడు గ్రామాలకు చెందిన పొగాకు రైతులు 927 బేళ్లను అమ్మకానికి ఉంచారు. అందులో 890 బేళ్ళ కొనుగోలు చేయగా మిగిలిన 37 బేళ్లు వివిధ కారణాల చేత ఇంటికి తిరుగుముఖం పట్టాయి. వాటిలో గరిష్ఠ ధర కిలో రూ.241, కనిష్ఠ ధర రూ.153, సరాసరి ధర కిలో రూ.223.19 పలికిందన్నారు.

బియ్యం అందజేత

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణంలోని ప్రవేటువైద్యశాలలో పనిచేస్తున్న రాయసం మాల్యాద్రి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందతుండగా బ్రాహ్మణ మహాసభ నాయకులు సోమవారం పరామర్శించి.. 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న బ్రాహ్మణులను బ్రాహ్మణ మహాసభ ఆదుకోవటం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో బ్రాహ్మణ మహాసభ నాయకులు డి వీరభద్రరావు, డి మల్లికార్జునరావు పాల్గొన్నారు.

కూలి రూ.272 పడేలా చూడాలి..

ఎఫ్ఏలకు వరికూటి దిశా నిర్దేశం

ప్రజాశక్తి-టంగుటూరు

గ్రామీణ ప్రాంతాలలో ప్రతిరోజూ ఉపాధి హామీ పథకం పనులకు హాజరయ్యే కూలీలకు రోజువారి కూలీ రూ.272 పడేలా చూడాలని కొండపి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు ఉపాధి పథకం సిబ్బందికి సూచించారు. సోమవారం మండలంలోని కారుమంచి గ్రామంలో కూలీలు పనిచేస్తున్న గుర్రాజుకుంట పని ప్రదేశానికి వెళ్లి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం రోజు 234 మంది కూలీలు గ్రామంలో ఉపాధి పనికి హాజరు కావాల్సి ఉండగా 151 మంది పనికి హాజరైనట్లు గుర్తించారు. ఈ సందర్భంగా పలువురు కూలీలు పనిముట్లు కొరత ఉన్నట్లు అశోక్ బాబు దృష్టికి తెచ్చారు. స్పందించిన వరికూటి అశోక్ బాబు వెంటనే ఏపీఓకు ఫోన్ చేసి కూలీలు పనిచేసే ప్రదేశంలో పనిముట్ల కొరత సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు ఆనం సత్యనారాయణ రెడ్డి, ఉపాధి పథకం క్షేత్రస్థాయి సిబ్బంది ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

కూలీలతో మాట్లాడుతున్న వరికూటి

శింగరాయకొండ: సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందటమే లక్ష్యమని కొండపి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. సోమవారం నాడు గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమం సోమరాజుపల్లి గ్రామపంచాయతీ లోని నర్రావారిపాలెం. తిరుమల పట్టాభినగర్‌లో నిర్వహించారు. తీపి నగర్‌లోని గిరిజనులతో మాట్లాడి ప్రభుత్వ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట వైఎస్ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, ఎంపిటిసి బాపట్ల రవణమ్మ, బిఎస్ఎన్ఎల్ డైరెక్టర్ గూడూరి రవీంద్రబాబు, యన్నాబత్తిన వెంకటేశ్వరరావు, డాక్టర్ యన్నాబత్తిన కార్తీక్, పిట్టా బ్రహ్మయ్య, ఎస్‌కె.సుల్తాన్, గాలి బుజ్జి, సచివాలయాల కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, శీలం రమణయ్య తదితరులు ఉన్నారు.

ఆర్‌టిసి ఎండీని కలిసిన సుప్రజారెడ్డి

ప్రజాశక్తి-శింగరాయకొండ

విజయవాడలోని ఆర్‌టిసి భవన్‌లో సోమవారం ఏపీఎస్ఆర్టీసీ ఎండీ ద్వారక తిరుమలరావును నెల్లూరు జోనల్ చైర్ పర్సన్ బత్తుల సుప్రజారెడ్డి మరియు రాష్ట్ర వైద్య విభాగ అధ్యక్షులు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి కలిసి సోమవారం చర్చించారు. సింగరాయకొండ ఆర్టీసీ బస్టాండులో టాయిలెట్లు మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు సుమారు రూ.30 లక్షల మంజూరు చేయించారు. బస్టాండ్లో బస్సులు తిరుగు దారిలో సిమెంట్ రోడ్డు నిర్మాణం కూడా చేపడుతున్న నేపథ్యంలో సింగరాయకొండ బస్టాండ్ అభివృద్ధికి మంచి ప్రాధాన్యత ఇస్తున్న ఎండీ ద్వారకా తిరుమలరావుకు సుప్రజారెడ్డి, అశోక్‌కుమార్‌రెడ్డి కతజ్ఞతలు తెలిపారు.

ఆర్‌టిసి ఎండీని కలిసిన సుప్రజారెడ్డి, అశోక్‌కుమార్‌రెడ్డి

విద్యాకానుక కిట్లు విద్యార్థులకు వరం

జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి-దర్శి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యార్థులకు అందిస్తున్న జగనన్న విద్యాకానుక కిట్లు విద్యార్థులకు ఒక వరమని జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. సోమవారం దర్శి మండలంలోని రాజంపల్లి హైస్కూల్ నందు జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఇఒ కక్కర్ల రఘురామయ్య, పాఠశాల హెచ్ఎం చంద్రమోహన్, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టరు డాక్టరు ఎస్ఎం బాషా, ఎంపిపి గోళ్లపాటి సుధారాణి, ఎంపిడిఒ కె కుసుమకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జరుగుమల్లి: ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదవాలని జరుగుమల్లి ఇన్‌చార్జి ఎంపిడిఓ పి.రామకృష్ణ అన్నారు. జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థులకు ఆయన సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి బత్తల నాగేంద్రవదన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాసరావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మెన్ కె.ఆదిలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిద్దలూరు: పట్టణంలోని కోటగడ్డ వీధిలోని ఎంపీయూపీ స్కూల్ లో ప్రధానోపాధ్యాయుడు ఆవుల రాజు అధ్యక్షతన సోమవారం జగనన్న విద్యా కానుకల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైసీపీ నాయకులు ముద్దర్ల శ్రీనివాసులు విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను అందజేశారు. కార్యక్రమంలో ఉర్దూ ఉపాధ్యాయులు ఖాదర్ వలీ, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సిఎస్‌పురం: జగనన్న విద్యాకానుక పేద విద్యార్థులకు వరం లాంటిదని జడ్‌పిటిసి మేకల శ్రీనివాసులు అన్నారు. స్థానిక కస్తూరిబా పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాలకొల్లు వెంకటేశ్వర్‌రెడ్డి, ఎం.అటేలయ్య, మన్నేపల్లి సురేష్, రమణయ్య పాల్గొన్నారు.

శింగరాయకొండ: పాత సింగరాయకొండ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఘనంగా జగనన్న విద్యా కానుక పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. ఎంఇఒ బి.శివనారాయణ అధ్యక్షతన పేరెంట్స్ కమిటీ ఛైర్మెన్ చిమట సుధాకరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజలు విద్యార్థులకు జగనన్న కిట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల పిఇటి ఎండి అన్వర్‌బాబు, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ మండల కన్వీనర్ ఘంటా రమణారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ చిత్తూరి హరిక, వైస్ ఎంపీపీలు పరుచూరి సురేఖ సీతారామయ్య, దర్శనం నాగయ్య, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కిట్లు అందజేస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

డిగ్రీ కళాశాల విద్యార్థులకు వరం

ప్రజాశక్తి-దర్శి

డిగ్రీ చదివే విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఒక వరమని డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎస్.సావిత్రి అన్నారు. కళాశాల ప్రారంభోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2020-21 సంవత్సరములో కాలేజ ప్రారంభించారని చెప్పారు. మొత్తం 16 మంది అధ్యాపకులు ఉన్నారని ప్రిన్సిపల్‌తో కలిపి 17 మంది పనిచేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 160 సీట్లు ఖాళీలు ఉన్నాయన్నారు. స్థానిక కురిచేడు రోడ్‌లోని ఆదర్శ పాఠశాలకు ప్రభుత్వ డిగ్రీ కాలేజికి ఆరు ఎకరాలు స్థలాన్ని కేటాయించారని స్థానిక ఎమ్మెల్యే డాక్టరు మద్దిశెట్టి వేణుగోపాల్ కృషితో రూ.77 కోట్లతో భవనాలు నిర్మించడానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఆ నిధులు మంజూరై భవనాలు నిర్మిస్తే కళాశాల ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ అవకాశాన్ని పేద విద్యార్థులు ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

దాడులపై ఎంపీ విజయసాయిరెడ్డికి

వైసిపి నేతల ఫిర్యాదు

ప్రజాశక్తి-శింగరాయకొండ

రాజ్యసభ సభ్యులు, వైసిపి అనుబంధ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు విజయసాయిరెడ్డిని సోమవారం వైసిపి నాయకులు కలిశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీతో సమావేశమై ఇటీవల కాలంలో జరిగిన దాడులు విషయాన్ని ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరుగుతుందని తమకు న్యాయం చేయాలని కోరారు. వీరి వెంట వైసిపి నాయకులు శీలం రాము, చొక్కా కిరణ్‌కుమార్, ఎంపీటీసీ పురిని శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎంపిటిసి బూర్సు ప్రసాద్, షేక్ ఉబేదుల్లా తదితరులు పాల్గొన్నారు.

రైతుభరోసా కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని మొగుళ్లపల్లి గ్రామంలో గల రైతు భరోసా కేంద్రాన్ని సోమవారం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిణి డాక్టర్ బేబీరాణి ఆకస్మిక తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏడి డాక్టర్ రమేష్ కుమార్, డాక్టర్ మంత్రు నాయక్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని కాశిరెడ్డి నగర్ ఎస్టీ కాలనీలో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల న్యాయసేవాధికార సంస్థ, గుడ్‌హెల్ప్ సంస్థ, ఎన్‌బిసిసెల్ ఆధ్వర్యంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, గుడ్‌హెల్ప్ డైరెక్టర్ మంద్రు రమేష్‌బాబు, ఎస్‌బిసి జిల్లా కోఆర్డినేటర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణస్వామి ఆలయ ఆదాయం రూ.3.53 లక్షలు

ప్రజాశక్తి-సిఎస్‌పురం రూరల్

ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి వారి ఆలయానికి ఆదివారం రూ.3,53,505 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నర్రా నారాయణరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారి దర్శనం టికెట్లు అమ్మకం ద్వారా రూ 1,21,290, స్వామివారి లడ్డూ ప్రసాదం అమ్మకం ద్వారా రూ 43,375, స్వామివారి ఆలయం వద్ద నిర్వహిస్తున్న శాశ్వత అన్నదాన పథకం నిర్వహణకు దాతలు ఇచ్చిన విరాళం రూ 1,45,792, ఇతర విరాళాలు రూ 43,048 వచ్చినట్లు చెప్పారు. ఇందులో అన్నదాన పథకం నకు సౌత్ అండమాన్, పోర్ట్ బ్లెయిర్‌కు చెందిన యారజాల నారయ్య, ఓబులమ్మ దంపతులు రూ 25,116, గుంటూరు కు చెందిన సానికొమ్ము నారాయణమ్మ జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యులు రూ 25,000 విరాళం ఇచ్చినట్లు చెప్పారు.

భూసార పరిరక్షణపై రైతుల దృష్టి

రొటావేటర్‌తో పొలం దున్నుతున్న రైతు

ప్రజాశక్తి-పర్చూరు

రైతులు పండించిన పంటలలోని పనికి రాని చెత్తా చెదారాన్ని గతంలో పొలంలోనే ఓ చోట కుప్ప చేసి నిప్పు పెట్టే వారు. లేదంటే అమ్మేవారు. ప్రస్తుతం మూల ఆరోగ్య పరిరక్షణపై దృష్టి పెట్టారు. లోగడ వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు చెప్పినా పట్టించుకోకుండా పంట వ్యర్ధాలను చేలల్లో లేకుండా చేసేవారు. ప్రస్తుతం ఆధునిక యంత్రాల వల్ల శనగ సాగు చేసిన రైతులంతా పంటలోని వ్యర్ధాలను చేలోనే ఉంచాల్సి వచ్చింది. గతంలో శనగ పంట నూర్పిడి చేసిన తర్వాత పొట్టు నామమాత్రపు రేటుకు అమ్ముకునే వారు. ప్రస్తుతం వచ్చిన ఆధునిక యంత్రాల ద్వారా నూర్పిడి చేయటం వల్ల పొట్టు వచ్చే అవకాశం లేదు. ఖర్చు తగ్గుతుంది. పంట వ్యర్ధాలు చేలోనే ఉండటం వల్ల దున్నితే భూమిలో కలిసిపోయి సేంద్రీయ ఎరువుగా ఉపయోగపడుతుంది. మిరప, వైట్ బర్లి పొగాకు, పత్తి తదితర పంటల వ్యర్ధాలను లోగడ కట్టె పుల్లలుగా ఉపయోగించుకునే వారు. వీటిని పంట చేతికి వచ్చిన అనంతరం సేంద్రీయ ఎరువుగా ఉపయోగించుకునే విధానం అవలంబిస్తున్నారు. మిరప, పత్తి, పొగాకు పైర్లను సైతం రొటేవేటర్ ద్వారా పొలంలోనే దున్నేస్తున్నారు. దున్నిన కొద్ది వ్యవధిలోనే కొంగలు అక్కడకు చేరుతున్నాయి. భూమిలో వచ్చిన క్రిమి కీటకాలను ఏరుకొని తింటున్నాయి. దీనివల్ల భవిష్యత్తులో పురుగుల సమస్య తగ్గటమే కాకుండా పంటలో వ్యర్ధాలు నేల ఆరోగ్యాన్ని కాపాడుకునే అవకాశం వస్తుంది. మొక్కజొన్న సైతం ఎక్కువ మంది రైతాంగం పంట చేతికి అందిన అనంతరం చేలోనే దున్నేందుకు ప్రయత్నిస్తున్నారు. లోగడ పంటలో వచ్చే చెత్తా చెదారాన్ని తగులబెట్టే వారు. దీనివల్ల పొగ కాలుష్య సమస్య ఏర్పడేది. రైతులు పంట వ్యర్ధాలను ఉపయోగించే విధానంలో అనుసరిస్తున్న మార్పులతో వాతావరణ కాలుష్య సమస్యను నేల ఆరోగ్యాన్ని పెంపొందించు కునేందుకు ఇది ఉపయోగపడుతుంది.

పేదల సంక్షేమమే ధ్యేయం : మంత్రి

సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న మంత్రి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. మండల పరిధిలోని చిన్న దోర్నాల గ్రామంలో గడప గడపకూ ప్రభుత్వ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం మంత్రి సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అంద జేస్తున్నట్లు తెలిపారు. తొలుత గ్రామంలో రూ. 40 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, ఎంపిడిఒ విజయ, ఇఒఆర్‌డి నాసర్‌రెడ్డి, ఎంఇఒ మస్తాన్ నాయక్, హౌసింగ్ డిఇ సురేష్, నాయకులు గంటా గురువారెడ్డి, నెక్కటి వెంకటేశ్వరరెడ్డి, గుమ్మా యల్లేష్, చంద్రకాంత ొరెడ్డి, జంకె సుబ్బారెడ్డి, ఖాసింపీరా, గుండారెడ్డి సుబ్బారెడ్డి, జడ్డా వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు నగదు బహుమతులు

నగదు బహుమతి అందజేస్తున్న సిఐ

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులను సిఐ ఎం. భీమానాయక్ ప్రోత్సహిస్తున్నారు. పదో తరగతి పరీక్షల్లో పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ఎస్థానాల్లో నిలిచి విద్యార్థినులకు నగదు బహుమతులు అందిస్తానని గతంలో చెప్పారు. అందులో భాగంగా ప్రథమ స్థానంలోనిలిచిన జి.జోత్స్న, ద్వితీయ స్థానంలో నిలిచిన చెప్పల్లి యశశ్రీ, తృతీయ స్థానంలో నిలిచిన ఎం.అమృతవర్షిణికి వరుసగా రూ. 5వేలు, రూ. 3వేలు, రూ వెయ్యి చొప్పున ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి సమక్షంలో సిఐ ఎం.భీమానాయక్ సోమవారం అంద ొజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, 20వ వార్డు కౌన్సిలర్ షేక్ సలీం, ఎంపిపి పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి, ఎంఇఒ బి.రాందాస్‌నాయక్, ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) ఎం.రవిచంద్ర పాల్గొన్నారు.

ట్రాక్టర్ నడుపుతున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

రైతులకు ట్రాక్టర్లు పంపిణీ

ప్రజాశక్తి-మార్కాపురం

వైఎస్ఆర్ యంత్ర సేవా పథకం ద్వారా రైతులకు ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లను ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ఆర్ యంత్ర సేవా పథకంలో భాగంగా మార్కాపురం నియోజవర్గంలో ఇప్పటి వరకు రూ. 6.82 కోట్ల విలువైన 50 ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లను రూ. 2.38 కోట్ల రాయితీపై అందజేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఫేస్-2లో భాగంగా రూ. 1.8 కోట్ల విలువైన 14 ట్రాక్టర్లు, వ్యవసాయ పని ముట్లను రూ. 64.10 లక్షల రాయితీపై కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ల ద్వారా ఏర్పడిన రైతు గ్రూపులకు అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రైతుల కోసం సిఎం జగన్ మోహన్‌రెడ్డి శ్రమిస్తున్నారన్నారు. గిట్టుబాటు ధర కల్పించడంలో విజయవంత ొమయ్యారన్నారు. ప్రతి గ్రామంలోనూ విత్తనం నుంచి పంట అమ్మకం వరకు ప్రది దశలోనూ రైతుకు తోడుగా ఉండేందుకు రైతుభరోసా కేంద్రాలు ఉన్నాయని వివరించారు. రాయితీపై నాణ్యమైన విత్తనాలను ఆర్‌బికెల ద్వారా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గొలమరి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్.అంజమ్మ శ్రీనివాస్, ఎంపిపి పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి,జడ్‌పిటిసి నారు బాపన్‌రెడ్డి, తర్లుపాడు ఎంపిపి సూరెడ్డి భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా వనరుల కేంద్ర అధికారి అన్నపూర్ణ, ఎడిఎ రమాదేవి, ఎఒ దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు

ప్రభుత్వ స్థంలో ఏర్పాటు చేసిన బోర్డు

ప్రజాశక్తి-పామూరు

ఎవరైనా ప్రభుత్వ స్థలను ఆక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని తహశీల్దారు నాగార్జునరెడ్డి హెచ్చరించారు. మండల పరిధిలోని కందుల వారిపల్లిలో గ్రామ కంఠం స్థలంలోని బావికి సంబంధించిన స్థలాన్ని కొందరు ఆక్రమించారు. పశువుల దొడ్డిగా ఉపయోగించు కుంటున్నారు. దీంతో తహశీల్దారు నాగార్జునరెడ్డి ఆదేశాల మేరకు విఆర్ఒ షేక్ ఖాజారఫీ సోమవారం ఆక్రమణలు తొలగించి హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ, వాలంటీరు పాల్గొన్నారు.

బాధితులకు బియ్యం అందజేత

బియ్యం అందజేస్తున్న అధికారులు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండల పరిధిలోని ఐలవరం గ్రామంలో ఆదివారం చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన భాదితులకు మండల రెవెన్యూ అధికారులు సోమవారం బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో ఆర్ఐ శివరామ కష్ణ,విఆర్ఒలు రత్నాకర్,గ్రేషమ్మ గ్రామ సర్పంచి మాచర్ల కొటేశ్వరరావు, ఎంపిటిసి మురుగుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

భోజనం వడ్డిస్తున్న వేగేశన నరేంద్ర వర్మ

కొనసాగుతున్న అన్నా క్యాంటీన్

ప్రజాశక్తి -బాపట్ల

టిడిపి బాపట్ల నియోజకవర్గ బాధ్యులు వేగేసిన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ పేదల ఆకలి తీరుస్తోంది.కర్లపాలెం మండలం యాజలి గ్రామానికి చెందిన ఏపూరి అంకయ్య జ్ఞాపకార్ధం ఆయన కుమారుడు రమేష్ సహకారంతో సోమవారం నిర్వహించిన అన్న క్యాంటీన్ 225వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా 350 మంది పేదలకు అన్న దానాన్ని నరేంద్ర వర్మ నిర్వహించారు . పేదల ఆకలి తీర్చే అద్భుతమైన అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములై తమ సహకారాన్ని అందిస్తున్న దాతలకు నరేంద్ర వర్మ ఈ సందర్భంగా కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాతలను నరేంద్ర వర్మ సన్మానించాం

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి- బాపట్ల

బాపట్ల పురపాలక సంఘ పరిధిలో ఖాళీగా ఉన్న వార్డు వాలంటరీ పోస్టుల భర్తీకి అర్హుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు బాపట్ల మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్ తెలిపారు. పట్టణంలో మొత్తం 20 సచివాలయాల్లో 10 వార్డు వాలంటీర్ల పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. వాలంటీర్ల పోస్టులకు దరఖాస్తుచేసుకునేందుకు ఆసక్తిగల అభ్యర్థులు 10వ తరగతి అందుకు సమానమైన. విద్యలోఉత్తీర్ణులై ఉండాలన్నారు. 2023 జూన్ 1 నాటికి 18 నుంచి 35 ఏళ్ల లోపు వయసు వారై ఉండాలి. ఆసక్తి కలిగిన వారు ఈనెల 20 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసిన దరఖాస్తులను ఈనెల 22 నుంచి 26 వరకూ పరిశీలిస్తారని తెలిపారు. అర్హులకు ఈనెల 28 నుంచి 30 వరకు మౌఖిక పరీక్ష నిర్వహించి జూలై 1న ఎంపిక చేస్తారని తెలిపారు. ఎంపికైన వాలంటీర్లను జూన్ 3 నుంచి విధుల్లోకి తీసుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు.

మట్టితరలించిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న నాయకులు

అనుమతి లేకుండా మట్టి తరలింపు

ప్రజాశక్తి -కొల్లూరు

మండల పరిధిలోని రావికంపాడు చిన్న పులివర్రు డొంక వద్ద భట్టిపోలు మెయిన్ డ్రైనేజీ కాలువలో ఎలాంటి అనుమతులు లేకుండా జెసిపితో కొందరు మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ఈ విషయం గురించి తెలుసుకున్న టిడిపి కష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ మైనేని మురళీకష్ణ, రైతులు అక్కడికి చేరుకొనే లోపు జెసిపి, ట్రాక్టర్లను తీసుకొని పరారీ అయ్యారు. మట్టి తవ్వకం గురించి ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ మురళీకష్ణ డ్రైనేజీ ఎఇకు సమాచారం అందించారు. ఎఇ ఘటనా స్థలాన్ని పరిశీలించి మట్టితవ్వకానికి తాము ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదని తెలిపారు. ఈ సందర్భంగా మురళీకష్ణ మాట్లాడుతూ అధికారంలో ఉన్నామని తాము ఏమి చేసినా చెల్లుతుందనే భ్రమలో వైసిపి నాయకులు ఉన్నారని తెలిపారు. మురుగు కాలువలను కూడా వదిలిపెట్టకుండా కక్కుర్తితో మట్టి మాఫియా చేస్తున్నారని ఆయన విమర్శించారు.

విద్యాకానుక అందజేస్తున్న మంత్రి సురేష్

విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట

మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి విద్యార్థులను తయారుచేసేలా విద్యారంగానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ చెప్పారు. సోమవారం పాఠశాలలు పున్ణప్రారంభం కావడంతో విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్‌తో కలిసి యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ విద్యార్థులంతా తమ తల్లిదండ్రులతో చెప్పి తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేయాలన్నారు. కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ విద్యా కానుక కిట్‌లో అందించే ప్రతి వస్తువు నాణ్యతను ఏకంగా ముఖ్యమంత్రే స్వయంగా పరిశీలించి ఎంపిక చేశారని తెలిపారు. కార్యక్రమంలో డీఈవో రమేష్, డిప్యూటి డీఈవో చంద్రమౌలి, ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, యర్రగొండ పాలెం, త్రిపురాంతకం మండలాల ఎంపిపిలు దొంతా కిరణ్ గౌడ్, కోట్ల సుబ్బారెడ్డి, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, సర్పంచ్ రామావత్ అరుణాబాయి, ఎంఈవో పి ఆంజనేయులు, హెచ్ఎం శామ్యూల్ జాన్ పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు స్లీపర్ కోచ్

బస్సు ప్రారంభం

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి టు హైదరాబాద్‌కు నాన్‌ఏసి స్లీపర్ కోచ్ బస్సును ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ బత్తుల సుప్రజారెడ్డి స్థానిక ఎమ్మెల్యే బుర్రామధుసూదన్‌యాదవ్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. కనిగిరి ఆర్టీసీ డిపోకు నూతనంగా మంజూరైన బస్సును వారు ప్రారంభించారు. కార్యక్రమంలో డిపిటివో బి.సుధాకర్‌బాబు, కనిగిరి డిపో మేనేజర్ శ్రీమన్నారాయణ, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్‌గఫార్ పాల్గొన్నారు.

ధూమపానం ఆరోగ్యానికి హానికరం

ధూమపానం ఆరోగ్యానికి హానికరమని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కనిగిరి ప్రభుత్వ వైద్యశాల సూపరెండెంట్ అబ్దుల్ కలాం తెలియజేశారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురష్కరించుకొని కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో అవగాహన కార్యక్రమం వైద్యఆరోగ్యశాఖ, గుడ్‌హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో గుడ్‌హెల్ప్ డైరక్టర్ మంద్రు రమేష్‌బాబు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్

ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్ దినేష్‌కుమార్

ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా 'ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం' సందర్భంగా అవగాహన ర్యాలీని ప్రకాశం భవనం వద్ద కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకై ఈ నెల 1 నుంచి 30వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 16 మంది బాల కార్మికులను గుర్తించి సంబంధిత యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నామన్నారు. కనీస వేతనాల చట్టం 1948లో వ్యాజ్యాలు కోర్టులో దాఖలు చేసి నష్టపరిహారంతో కనీస వేతనాలు బాల కార్మికులకు ఇప్పిస్తామన్నారు. జిల్లాలోని వివిధ దుకాణాలు, సంస్థలు, ఫ్యాక్టరీలు, ఇటుక బట్టీలు, హేచరీలల్లో బాల కార్మికులతో పనిచేయించరాదని తెలియజేశారు. పనిచేయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్మిక శాఖ ఉప కమిషనర్ ఎన్.శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మూడు బృందాలు నిరంతరాయంగా తనిఖీలలో పాల్గొంటున్నారన్నారు. బాల కార్మిక రహిత జిల్లాగా ప్రకాశం జిల్లాను ఉంచేందుకు అందరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారి మాధురి, జిల్లా టాస్క్‌ఫోర్స్ టీమ్ సభ్యులు, సహాయ కార్మిక కమిషనర్ బి. అనితావాణి, సహాయ కార్మిక కమిషనర్ ఎస్–ఎస్‌పిఒ కపవన్ కుమార్, సహాయ కార్మిక అధికారి ఎం. ఎలిజబెతమ్మ, దినేష్ కుమార్, దిశా పోలీస్ సిబ్బంది, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, ఎన్‌బిఒ సార్డ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యంపై అవగాహన పెంచుకోవాలి

- ఆయుష్ శాఖ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ పద్మజాతి - ఉచిత ఆయుర్వేద వైద్యశాల ప్రారంభం

మాట్లాడుతున్న ఆయుష్ శాఖ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ పద్మజాతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆయుర్వేద వైద్యంపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని ఆయుష్ శాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పద్మజాతి పేర్కొన్నారు. స్థానిక తులసీ రామ్ థియేటర్ పక్కన మఠం బజార్‌లో పేలప్రోలు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పేలపోలు రామకష్ణ పరమహంస(బిర్లా) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పేలప్రోలు కాశయ్య స్వామి ఉచిత ఆయుర్వేద హాస్పటల్‌ను ఆమె ప్రారంభించారు. తొలుత పేలప్రోలు కాశయ్య స్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి పేలప్రోలు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మంచినేని మాధవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మజాతి మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం ప్రాచీన కాలం నుండి ఉపయోగంలో ఉండి వేలాది రోగాలను నయం చేస్తుందని తెలిపారు. ఆయుర్వేద వైద్యంలో అన్ని రకాల వ్యాధులకు మందులు లభిస్తాయని తెలిపారు. ప్రజలకు ఆయుర్వేదం పట్ల అవగాహన లేక, ఈ వైద్యం తెలియక ఇంగ్లీష్ వైద్యంపై నమ్మకం పెంచుకొని డబ్బులను వృథా చేసుకుంటున్నారన్నారు. పేలప్రోలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ ఉచిత ఆసుపత్రి సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఒక గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పేలప్రోలు చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులను ఆమె అభినందించారు.

పేలప్రోలు చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి మంచినేని మాధవి మాట్లాడుతూ తన తండ్రి పేలప్రోలు రామకష్ణ పరమహంస (బిర్లా) చైర్మన్ గా మూడేళ్లక్రితం సేవా సంస్థను ఏర్పాటు చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఏడాదిగా ఉచిత అంబులెన్సు సేవలు అందిస్తున్నామన్నారు. రిటైర్డ్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. హరిబాబు మాట్లాడుతూ పేలప్రోలు చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రజలు వినియోగించుకోవాలని, మరింత విస్తతం కావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయుష్‌శాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్‌ని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పేలప్రోలు రామకష్ణ పరమహంస (బిర్లా), ప్రమీల దంపతులతో పాటు ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ఘనశ్యామ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, మాజీ ఏఎంసి చైర్మన్‌లు మారెళ్ళ వివేకానంద, కామేపల్లి శ్రీనివాసరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చైర్మన్ వైవి.సుబ్బారావు, మైనార్టీ స్టేట్ ఫైనాన్స్ డైరెక్టర్ షేక్ మహబూబ్, మంచినేని శ్రీనివాసరావు, నామినేని మోహన్‌రావు, పేలప్రోలు చిలకమ్మ బ్రహ్మానందం, కొమ్మి రమణయ్య రాజేశ్వరి, మారెళ్ళ సుబ్బారావు, రాజేశ్వరి, పేలప్రోలు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మంచినేని శ్రీనివాసరావు, పేలప్రోలు కాశయ్య స్వామి పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా..

యువతకు ఉద్యోగ అవకాశాలు: మంత్రి

నియామకపత్రాలు అందజేస్తున్న మంత్రి సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ స్కిల్ హబ్స్ ద్వారా శిక్షణను ఇచ్చి ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. సోమవారం యర్రగొండపాలెంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్‌తో కలిసి యర్రగొండపాలెంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, సబ్ కలెక్టర్ సేతు మాధవన్, డిఆర్‌డిఏ పీడీ బాబురావు, జిల్లా ఉద్యోగ,, ఉపాధి అధికారి భరద్వాజ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ నాయుడు, జడ్పి సీఈవో బాలిరెడ్డి, మెప్మా, పిడి రవికుమార్, జిల్లా నైపుణ్యాధికారి ఆర్ లోకనాథం, ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపిపిలు దొంతా కిరణ్ గౌడ్, కోట్ల సుబ్బారెడ్డి, సర్పంచ్ రామావత్ అరుణాబాయి, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫీజు నియంత్రణా చట్టాన్ని పాటించాలి: ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజు నియంత్రణ చట్టాన్ని పాటించేలా చర్యలు చేపట్టాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక స్పందన సమావేశ మందిరంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో డిఎల్‌పిఒకు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు ఫీజు నియంత్రణా చట్టాన్ని పాటించడం లేదన్నారు. అధిక ధరలకు నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలను అమ్ముతున్నారని, స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ లేవని, పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకుంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని వారు కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు టీ ప్రవీణ్ కుమార్, ఒంగోలు నగర అధ్యక్ష కార్యదర్శులు శశాంత్, హేమంత్ పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

స్పందన ఫిర్యాదులను ముఖ్య ప్రాధాన్యతతో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచివచ్చిన ప్రజలు తమ బాధలు, సమస్యలను జిల్లా ఎస్పీకి పిటీషన్‌ల ద్వారా అందజేశారు. వాటిలో భూ వివాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పిర్యాదులు ఎక్కువగా ఇచ్చారు. జిల్లా ఎస్పీ ప్రజల నుండి వచ్చిన 35 ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ప్రతీ పిటీషనర్‌తో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను సావధానంగా విన్నారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ముఖ్య ప్రాధాన్యతతో చట్టపరిధిలో సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని ఆదేశించారు. స్పందన ఫిర్యాదుపై తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు కార్యాలయానికి పంపాలని అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, డి.సి.ఆర్.బి. డి.ఎస్.పి జి.లక్ష్మయ్య, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ పి.బాలమురళీకష్ణ, స్పందన సెల్ ఎస్.ఐ హరిబాబు పాల్గొన్నారు.

అగ్నికి ఆహుతైన చెంచుల గుడిసెలు

17 పూరిళ్లు దగ్ధం

ప్రజాశక్తి-అర్ధవీడు

అర్ధవీడు పంచాయతీ పరిధిలోని చెంచుల కాలనీలో సోమవారం రాత్రి అగ్నిప్రమాదం జరిగింది. సుమారు 17 గుడిసెలు కాలిపోయాయి. రాత్రి తొమ్మిది గంటల సమయంలో ఓ ఇంటిలో వంట తయారు చేసుకునే క్రమంలో మసిగుడ్డ అంటుకొని.. మంటలు చెలరేగాయి. పక్కనే ఉన్న గుడిసెలకు మంటలు వ్యాప్తి చెంది.. మొత్తం గుడిసెల్లో ఉన్న అన్ని సామాన్లు అగ్నికి ఆహుతయ్యాయి. అర్ధవీడు పంచాయతీ సర్పంచి మునగాల వసంతమ్మ స్పందించి చెంచు కాలనీవాసులకు భోజన ఏర్పాట్లు చేశారు.